

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

**Voice of the leader**

అటవీ భూముల అక్రమణకు జరుగుతున్న ఈ ప్రయత్నాలకు, అక్రమ రెవెన్యూ రికార్డులు సృష్టించడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వారికి మద్దతు ఇస్తోంది. ఈ కారణంగా కేంద్ర ప్రభుత్వ శాఖ వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని అటవీ భూములను కాపాడాల్సిన అవసరం ఉంది.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# విద్యారంగం డమాల్



కపట సాక్షి

- అయినా ఆక్స్‌ఫర్డ్ స్థాయికి వెళ్తామంటూ జగన్ బడాయి
- స్కూళ్లల్లో సుద్దముక్కలు లేవు
- నాలుగేళ్లుగా ఒక్క టీచర్ నియామకం లేదు
- అయినా ఎంతో చేశామంటూ అబద్ధపు రాతలు
- విశ్వవిద్యాలయాల్లో 71 శాతం పోస్టులు ఖాళీ
- నాలుగేళ్లుగా ఒక్క నియామకం లేదు
- ఘోరంగా పడిపోయిన మన యూనివర్సిటీల ర్యాంకులు
- అయినా ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ స్థాయికి ఎదగాలంటూ సూక్తులు
- యథావిధిగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వంకర రాతలు

10

ఉట్టికెగరలేని అమ్మ అకాశానికి ఎగురుతానన్న చందంగా ఉంది మన విద్యారంగం భవితకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చెబుతున్న సూక్తులు. గురువారంనాడు విశ్వవిద్యాలయాల కుల పతుల సమావేశంలో ఆయన మాట్లాడిన వ్యవహారం, వల్లించిన సూక్తులు నేల విడిచి సాము చేయ టాన్ని తలపించాయి. ఈ వైఖరిపై వచ్చిన విమర్శల కు బదులుగా తన అక్రమ మానస పత్రిక కపట 'సాక్షి' నిన్నటి సంచికలో ఒక ఫుల్ పేజి కథనాన్ని రాయించి విద్యారంగంలో తానెన్నో బృహత్తరమైన మార్పులు తెచ్చానని పూర్తి అసత్యాలను వండి వార్చారు.

ప్రకాశంజిల్లాలో లోకేష్‌కు

# అపూర్వస్వాగతం

అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం

దారిపొడవునా కిటకిటలాడిన జనసందోహం




ఉమ్మడి నెల్లూరు జిల్లాలో విజయవంతంగా యువగళం పాద యాత్ర పూర్తిచేసిన యువనేత లోకేష్ శనివారం సాయంత్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం లోకి అడు గుపెట్టారు. కందుకూరు నియోజక వర్గ సరిహద్దుల్లోని రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద యువనేత లోకేష్‌కు ఉమ్మడి ప్రకాశం జిల్లా అపూర్వ స్వాగతం పలికారు.

4

అటవీ భూముల ఆక్రమణలపై

## తక్షణ చర్యలు

కేంద్ర పర్యావరణ, అటవీ శాఖా మంత్రికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ



- వివరాలు 3వ పేజీలో..

# గంజాయి రాజధానిగా రాష్ట్రం



- పంజాబ్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్ కాకూడదనే నా పోరాటం
- జగన్ రెడ్డి పాలనలో జోరుగా గంజాయి సాగు, అక్రమ రవాణా
- గంజాయి, డ్రగ్స్ వెనుక వైసీపీ నేతల హస్తం
- డ్రగ్స్ మత్తులో ఏపీలో పెరిగిన నేరాలు-ఘోరాలు
- గవర్నర్‌కు అన్ని ఆధారాలు అందించాను
- చర్యలు తీసుకోవాలని కోరాను
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

3

యువగళం జైత్రయాత్ర

ఇప్పటి వరకు నడిచిన దూరం: 2057.3 కి.మీ.

15-7-2023 నడిచిన దూరం: 17.9 కి.మీ.

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 155వ రోజు



## 15-07-2023

**వెంగళాపురం, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం (ఉమ్మడి ప్రకాశం జిల్లా).**

**పెండింగ్ పనులు పూర్తిచేసి సింహపురి ప్రజల రుణం తీర్చుకుంటా!**

ఈరోజు ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం నుంచి పాదయాత్ర ప్రారంభించి, రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలు 31రోజులపాటు నన్ను సొంత కుటుంబ సభ్యుడిలా ఆదరించి, నాపై చూపిన అభిమానం జీవితంలో మరువలేను. కావలి నియోజకవర్గం కొత్తపల్లి వద్ద యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 2వేల కి.మీ.ల మైలురాయిని చేరుకోవడం మరపురాని ఘట్టం. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 459కి.మీ. మేర సాగిన యువగళం పాదయాత్రలో లక్షలాది ప్రజలను నేరుగా కలుసుకొని, వారి కష్టాలు విన్నాను. నాలుగేళ్ల రాక్షసపాలనలో ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూశాను. సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తిచేస్తే జిల్లాలో సాగునీటి సమస్యకు చాలావరకు పరిష్కారం లభించే అవకాశముంది. తెలుగుగంగ లింకు కెనాల్స్‌ను పూర్తిచేయడం ద్వారా మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించవచ్చు. పెన్నానది నుండి గొలుసుకట్టు చెరువులకు నీరు సరిగా అందక తీర ప్రాంతవాసులకు తాగు, సాగునీటికి ఇబ్బంది ఎదురవుతోంది. కాళంగి, స్వర్ణముఖి నదులు చెంతనే ఉన్నా సూళ్లూరుపేట, పరిసర ప్రాంతాల్లో ఇప్పటికీ ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కోవడం దురదృష్టకరం. కనిగిరి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉత్తర భాగంలో కంకర తవ్వకాల వల్ల జలాశయం బలహీన పడింది. పూడికతీత పనులు చేపట్టి రిజర్వాయర్ రిపేర్లు చేయాల్సి ఉంది. సోమశిల ప్రాజెక్టు ముంపుబాధితులకు, కృష్ణపట్నం పోర్టు నిర్వాసితులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. అధికారంలోకి వచ్చాక పెండింగ్ పనులను పూర్తిచేసి సాగు, తాగునీరు అందించడం, జిల్లాకు పరిశ్రమలు రప్పించి యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా నెల్లూరు ప్రజల రుణం తీర్చుకుంటానని మాట ఇస్తున్నాను.

మార్గమధ్యలో జంగాలపల్లెకు చెందిన అల్లెంగి వినయ్‌అనే తమ్ముడు తమ గోడు విన్నిస్తూ...మాకు గత ప్రభుత్వ హయాంలో రూ. 300 లు కరెంటు బిల్లు వచ్చేది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక గతేడాది రూ.2,300 బిల్లు వచ్చింది. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందని రేషన్ కార్డు తొలగించారు. రేషన్ కార్డు లేదనే కారణంతో నాకు ఫీజు రీయింబర్స్ ఆపేశారు. దీంతో బి.టెక్ మొదటి సంవత్సరం రూ.75వేలు కట్టి చదివాను. రెండో యేడాది అంత డబ్బు చెల్లించే స్తోమత లేక చదువు మానేశాను. మా చెల్లెలకు అమ్మఒడి రాలేదని బాధపడ్డాడు. కొండాపురం తూర్పుపాలెంకు చెందిన మామిళ్లపల్లి శ్రీదేవి మాట్లాడుతూ...నాకు 8నెలల క్రితం బిడ్డపుట్టాడు. ప్రసవించినపుడు ఇవ్వాల్సిన రూ.6వేల ప్రోత్సాహకం ఇంతవరకు ఇవ్వలేదు. సచివాలయంలో అడిగితే పై అధికారులను అడగాలని సమాధానం చెబుతున్నారని తెలిపింది. సంక్షేమ పథకాల అమలులో సిఎం చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన లేదు. అందుకే ఆయనను కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ అంటున్నాను.

పాదయాత్ర దారిలో కందుకూరు నియోజకవర్గం లింగసముద్రంకు చెందిన గాలంకి ప్రసాద్ అనే దళిత సోదరుడు తమ ఆవేదనను తెలియజేస్తూ...2015లో గత టిడిపి ప్రభుత్వం లింగసముద్రం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.3-8లో వనం-మనం పథకం కింద ఒక్కొక్కరికి 1.40సెంట్ల చొప్పున 120మంది దళితులకు చెట్టుపట్టాలు ఇచ్చారు. అందులో మామిడి మొక్కలువేసి సంరక్షించు కుంటున్నాము. 2019లో ప్రభుత్వం మారగానే మా పట్టాలను రద్దుచేశారు. హైకోర్టుకు వెళ్లగా మాకు అనుకూలంగా తీర్పువచ్చింది. మేము టిడిపి సానుభూతిపరులమని కక్షగట్టి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఒత్తిడితో ఎమ్మార్వో మాకు పట్టాలు ఇచ్చిన ప్రాంతంలో చెట్లు లేవని నివేదిక పంపారు. దీనిపై మేము నిరసన తెలపడానికి ప్రయత్నిస్తే, అరెస్టుచేసి 14 రోజులు రిమాండ్ కు పంపిందారని వాపోయాడు. వాకమల్ల వారిపాలెంకు చెందిన మన్నెం మాల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ...గ్రామాన్ని అనుకొని ఉన్న పోరంబోకు భూమిలో 20ఏళ్లుగా గేదెలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నా. అక్కడనుంచి ఖాళీ చేయాలని వైసిపి నేతలు నారయ్య, బాబు, తిరుపతి అనే వారు వేధిస్తున్నారు. దీనిపై హైకోర్టుకు వెళ్లగా మాకు అనుకూలంగా తీర్పువచ్చింది. అయినా ఖాళీచేయాల్సిందే, లేకపోతే గడ్డివామి, గేదెలను తగులబెడుతామని బెదిరిస్తున్నారని బాధపడ్డాడు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేతృత్వాన తాలిబాన్ తరహా పరిపాలన కొనసాగుతోంది. వైసిపి దొంగల కన్నుపడితే కబ్జాచేసే వరకు వారికి నిద్రపట్టడు. రాజారెడ్డి రాజ్యాంగంలో న్యాయస్థానాల తీర్పులకు విలువలేదు. జగన్‌కు మళ్లీ అధికారమిస్తే ప్రజలు ఉన్న ఊళ్లను వదిలి పొరుగురాష్ట్రాలకు పారిపోవాల్సిందే.

విజ్ఞులైన రాష్ట్రప్రజలు మరోమారు ఒక్క ఛాన్స్ మాయలో పడకుండా అరాచకపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 2057.3 కి.మీ.

నిన్న నడిచిన దూరం: 17.9 కి.మీ.

156వ రోజు (16-07-2023)

యువగళం పాదయాత్ర వివరాలు:

కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం (ఉమ్మడి ప్రకాశం జిల్లా)

సాయంత్రం

3.00 – వెంగళాపురం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

4.20 – బంగారక్క పాలెంలో ఎస్సీ సామాజిక వర్గీయులతో భేటీ.

4.50 – పలేటివారి పాలెంలో బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.

6.50 – లింగపాలెంలో స్థానికులతో మాటామంతీ.

7.30 – రామచంద్రాపురంలో స్థానికులతో సమావేశం.

8.00 – కొండపి అసెంబ్లీ నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశం.

8.10 – మాలెపాడు విడిదికేంద్రంలో బస.



### గాలేరు-నగరి

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో 2.60 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తూ 5 లక్షల మందికి త్రాగునీరు అందించడం కోసం "గాలేరు-నగరి" ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి. జనార్ధన్

### మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### శ్రమదానం

రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ రోడ్ల మరమ్మత్తులు, పంట కాలువలు, చెరువులు పూడికతీత, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలకు 1996 జనవరిలో శ్రీకారం చుట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా

## మరో నలుగురికి ఉద్యోగాలు



అమరావతి: ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలోని టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా మరో నలుగురికి ఉద్యోగాలు లభించాయి. టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన సాయిదివ్య, రాజ్యలక్ష్మి, శ్రుతి, సందీప్‌కుమార్ ఉద్యోగాలు పొందిన వారిలో ఉన్నారు. వీరు హైదరాబాద్‌లోని సీటీఎల్ సొల్యూషన్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలు పొందిన వారికి శనివారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ పీ అశోక్‌బాబు జాబ్ ఆఫర్ లెటర్స్ అందచేశారు. ఎంపవర్మెంట్ సెంటర్ ప్రతినిధులు పెండ్యాల యామిని, వీ హిమజ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందినవారిని అశోక్‌బాబు అభినందించారు.తెలుగుదేశంపార్టీ ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా మరింత మంది విద్యార్థులు శిక్షణ మరియు ఉద్యోగాలు పొందాలని అభిలషించారు.

చైతన్యరథం

# గంజాయి రాజధానిగా రాష్ట్రం

విజయవాడ: జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం గంజాయి రాజధానిగా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుని పంజాబ్ ఎలా నాశనం అయ్యిందో చూశాం.. జగన్‌రెడ్డి పాలనలో మన రాష్ట్రం కూడా ఆవిధంగా కాకూడదనే తాను పోరాడుతున్నానని లోకేష్ వెల్లడించారు. రాజ్ భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను శనివారం కలిసిన లోకేష్ డ్రగ్స్‌వల్ల ఏపీలో జరుగుతున్న అనర్థాలు వివరించారు. యువగళం పాదయాత్రలో గంజాయి బాధిత కుటుంబాలు తనకి తెలియజేసిన వేదనని గవర్నర్ ముందుంచారు. ఏపీలో విచ్చలవిడి గంజాయి, డ్రగ్స్ పర్యవసానాలు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. గంజాయి, డ్రగ్స్ నిరోధానికి చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కి నివేదించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.



## గంజాయి మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ జాబ్ కాపిటల్ గా ఉండేదని, జగన్ సీఎం అయ్యాక గంజాయి కేపిటల్‌గా మారిందని లోకేష్ అన్నారు. బడిలో గంజాయి,గుడిలో గంజాయి,దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా అది మేడ్‌ఇన్ ఆంధ్రప్రదేశ్ అని తేలుతోందన్నారు. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లాలో సాగుతుండగా ఒక మహిళ తన కుమార్తెకి గంజాయి మాఫియా వల్ల జరిగిన అన్యాయాన్ని వివరించింది. వైకాపా నేతలు ఆమె కూతురిని గంజాయికి బానిసని చేసి, లైంగికంగా దాడి చేశారు. నిండా 15ఏళ్లు లేని ఆ అమ్మాయి వైసీపీ గంజాయి ముఠాలకి పావుగా మారిపోయిందని తెలిసి షాక్‌కి గురయ్యానని, ఆ అమ్మాయిని డీఅడిక్షన్ సెంటర్‌కి పంపించి, వైద్యం చేయిస్తున్నానని తెలిపారు. పాదయాత్ర దారిపొడవు నా గంజాయిబారిన పడిన బాధితుల విషాదగాథలతో ఈ మహమ్మారిపై పోరాడాలని నిర్ణయించు కుని, గంజాయిపై యుద్ధం ప్రకటించామని తెలిపారు. గంజాయి వద్దు బ్రో...పేరుతో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏపీలో ఏ నేరం జరిగినా, ఏ ఘోరం చోటు చేసుకున్నా దాని వెనుక గంజాయి ఉంటోందన్నారు. గంజాయి మత్తులోనే టెన్త్ స్టూడెంట్ అమర్ నాథ్‌గౌడ్‌ని వైకాపా నేతలు పెట్రోల్ పోసి తగలబెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం ఇంటి పక్కనే గంజాయి అమ్ముతున్నారని, గంజాయి గ్యాంగులు రేప్‌లు,హత్యలకి పాల్పడుతున్నా చర్యల్లేవన్నారు.వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి వల్లే దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంని అత్యంత దారుణంగా చంపి డెడ్ బాడీ డోర్ డెలివరీ చేశారని, వీటన్నింటినీ ఆధారాలతో సహా గవర్నర్‌కి ఇచ్చామని లోకేష్ తెలిపారు.

గంజాయి పంట, రవాణా, అమ్మకం వరకూ మొత్తం దీని వెనుక వైసీపీ ఉందని ఆరోపించారు. గంజాయి వల్ల కుటుంబాలే నాశనం అయ్యాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, స్కూళ్లలోనూ గంజాయి గుప్పుమంటోందన్నారు. గంజాయి లేనే లేదు అని పోలీసు ఉన్నతాధికారి ప్రెస్‌మీట్ పెట్టిన వెంటనే స్కూలులో గంజాయి దొరకడం ఏ స్థాయిలో ఉందో తేటతెల్లం చేస్తోందన్నారు.

## గంజాయి మాఫియాతో దేశభద్రతకి పెనుముప్పు

గంజాయి, డ్రగ్స్ దేశభద్రతకి సంబంధించిన అంశమని లోకేష్ అన్నారు. నేరాలు-ఘోరాలు పెరగడంతోపాటు అంతర్జాతీయ ముఠాల కార్యకలాపాలు, హవాలా దేశానికే ప్రమాదంగా పరిణమించిందని ఆందోళన వ్యక్తంచేశారు. డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ నివేదిక ప్రకారం దేశంలో గంజాయి, డ్రగ్స్ అతి ఎక్కువగా దొరికింది ఆంధ్రప్రదేశ్‌లోనే అని తేలిందన్నారు. దొరికిన గంజాయి 18 టన్నులుంటే, దొరకనిది ఇంకెంత ఉందో తలుచుకుంటేనే భయమేస్తోందన్నారు.చివరికి దేశంలో ఎక్కడ గంజాయి, ఇతర డ్రగ్స్ పట్టుకున్నా వాటి ట్రేడింగ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్ కావడం ఆందోళనకర అంశమన్నారు. దీనిపై సమీక్షించాల్సిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.. రాంగోపాల్‌వర్మతో తనపై సినిమా తీయించుకునే భేటీలలో బిజీగా ఉండటం మన దురదృష్టమన్నారు. గంజాయి నిరోధంపై డీజీపీతో ఇప్పటి వరకు సమీక్ష చేయకపోవడం చూస్తుంటే గంజాయి మాఫియా వెనుక సీఎం ఉన్నారని అనుమానించాల్సి వస్తోందన్నారు.రాష్ట్రంలో ఒక తరాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు గంజాయి మాఫియాలకి వెన్నుదన్నుగా నిలిచినపరిస్థితుల్లో తల్లిదండ్రులు తమపిల్లలు గంజాయి,డ్రగ్స్‌జోలికి పోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## పాదయాత్రలో అల్లర్లు సృష్టించే కుట్రలు

యువగళం పాదయాత్రలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, టీడీపీ జాతీయఅధ్యక్షుడు చంద్రబాబు, తనపైనా అసత్యాలతో కూడిన ఫ్లెక్సీలు వేసి రెచ్చగొట్టాలని చూస్తున్నారని లోకేష్ ఆరోపించారు. ఆ ఫ్లెక్సీలకి సీఐలని కాపలా పెట్టడం వైకాపా బరితెగింపుని స్పష్టం చేస్తోందన్నారు. గొడవలు సృష్టించి టీడీపీ వారిపైనే రివర్స్ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. శ్రీకాళహస్తిలో రాళ్ల దాడికి వైకాపా యత్నించగా, టీడీపీ కేడర్ తిరుగుబాటు చేసేసరికి పారిపోయారని వెల్లడించారు. ప్రొద్దుటూరులో కోడిగుడ్లతో దాడులు చేశారని పేర్కొన్నారు. ఈ అంశాలన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని, పాదయాత్రకి భద్రత కల్పించాలని కోరానని తెలిపారు.

## వాలంటీర్లు డేటా సేకరణ చట్ట విరుద్ధం

రాజ్యాంగబద్ధంగా ఉన్న స్థానికసంస్థల ఆధ్వర్యంలో వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలు పనిచేయాలని, వాలంటీర్ల వ్యవస్థ రాజ్యాంగేతర శక్తిగా మారకూడదన్నది తెలుగుదేశం విధానం అని లోకేష్ స్పష్టం చేశారు. వలంటీర్లను పార్టీ కార్యకర్తల్లా రాజకీయ అవసరాలకు వాడుకోవటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. చంద్రగిరిలో వాలంటీర్ల ద్వారా డేటా సేకరణ చేశారని, వలంటీర్లంతా వైకాపా కార్యకర్తలేనని ఆపార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి గతంలోనే ప్రకటించారని.. ఇదంతా చూస్తుంటే వైకాపా కోసం వాలంటీర్ల వ్యవస్థనివాడుతున్నారని స్పష్టం అవుతోందన్నారు. వాలంటీర్లయినా, మరెవరైనా రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సిందేనన్నారు.ప్రభుత్వం వద్ద సమగ్ర సమాచారం ఉండగా, వాలంటీర్ల ద్వారా మళ్లీ సమాచార సేకరణ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. వాలంటీర్ల ద్వారా వ్యక్తిగత సమాచార సేకరణ చట్ట విరుద్ధం అని స్పష్టం చేశారు.

## ముందస్తు ముచ్చట సజ్జలనే అడగండి

వైకాపా సర్కారు ముందస్తు ఎన్నికలకి వెళ్తుందనే సంకేతాలపై స్పందించాలని మీడియా ప్రతినిధులు కోరగా అన్ని విషయాలు మాట్లాడే సజ్జలని అడగండి అంటూ వ్యంగ్యంగా స్పందించారు లోకేష్. జగన్ ముందస్తు ఎన్నికలకి వెళ్లాలంటే ముందుగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలి కదా.. అంటూ ముగించారు.

# అటవీ భూముల ఆక్రమణలపై తక్షణ చర్యలు

**కేంద్ర పర్యావరణ, అటవీ శాఖా మంత్రికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ**

అమరావతి: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టి.నర్సాపురం మండలం అల్లంచెర్లరాజుపాలెంలో అటవీ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని, ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర పర్యావరణ,అటవీశాఖా మంత్రి భూపేందర్ యాదవ్‌ను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఆ మేరకు చంద్రబాబు శనివారం కేంద్ర మంత్రికి లేఖ రాశారు. ఆలేఖ సారాంశం... అల్లంచెర్లరాజుపాలెం గ్రామంలోని పాత స.నెం.453లో పర్యావరణ పరంగా విలువైన అటవీభూమి అన్యాక్రాంతం అవుతోంది. అల్లంచెర్లరాజుపాలెం అటవీ ప్రాంతంకింద 3255ఎకరాల అటవీ భూమి 1950 నుంచి అటవీ శాఖ అధీనంలో ఉంది. అటవీ శాఖ అధికారులకు చెప్పకుండా రెవెన్యూ అధికారులు కొంతమేర అటవీ భూమిని గతంలో సాగుభూమిగా ప్రకటించారు. న్యాయ సూత్రాలకు విరుద్దంగా రెవెన్యూ అధికారులు నాడు తీసుకున్న నిర్ణయంపై కోర్టులలో వివాదంనడుస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకుని తాజాగా అల్లంచెర్ల రాజుపాలెం పాలెం ఫారెస్ట్ బ్లాక్ పరిధిలోని 226, 227, 231, 232, 233 సర్వే నంబర్లలోని భూమి తమ ఆధీనంలో ఉందని ఆక్రమణదారులు, వారి వారసులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ భూముల విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసినప్పటికీ ఆ ప్రాంతంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేస్తున్నారు, బోరు బావులు తవ్వుతున్నారు. తద్వారా భూమి తమ అధీనంలో ఉందని చెప్పుకుంటూ, దానిని అటవీ భూమిగా ప్రకటించడం చట్ట విరుద్ధమని పిటిషనర్లు తప్పుడు వాదనలకు దిగుతున్నారు. అటవీ భూముల అక్రమణకు జరుగుతున్న ఈ ప్రయత్నాలకు, అక్రమ రెవెన్యూ రికార్డులు సృష్టించడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వారికి మద్దతు ఇస్తోంది. ఈ కారణంగా కేంద్ర ప్రభుత్వ శాఖ వెంటనే ఈవిషయంలో జోక్యం చేసుకుని అటవీ భూములను కాపాడాల్సిన అవసరం ఉంది. తక్షణమే మొత్తం అటవీ భూమిని సర్వే చేసి స్పష్టమైన సరిహద్దులను ఏర్పాటు చేయాలి. వివిధ న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రభుత్వం గట్టిగా పోరాడాలి. భూకబ్జాదారులను నుంచి అల్లంచెర్లరాజుపాలెం అటవీ ప్రాంతాన్ని కాపాడడానికి అక్కడ నిరంతరం నిఘా ఉంచాలి. అల్లంచెర్లరాజుపాలెం ఫారెస్ట్ భూమి అన్యాక్రాంతం చేయడానికి భూ కబ్జాదారులతో కుమ్మక్కైన సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

# యువనేత లోకేష్‌కు నెల్లూరు నేతల ఘన వీడ్కోలు

**ఉద్వేగానికి గురైన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెండింగ్ పనుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటుతో రుణం తీర్చుకుంటానన్న లోకేష్**



ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కందుకూరు నియోజకవర్గ సరిహద్దుల్లో రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద యువనేత నారా లోకేష్ ఘనంగా వీడ్కోలు పలికారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డి, కోవూరు ఇన్‌చార్జి దినేష్ రెడ్డి, ఉదయగిరి ఇన్‌చార్జి బొల్లినేని రామారావు, పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి, కైవల్యారెడ్డి, కోటంరెడ్డి గిరిధర్, బీద గిరిధర్, ఆనం రంగమయూర్ రెడ్డి తదితరులు యువనేతకు వీడ్కోలు పలికారు. యువనేత లోకేష్ ఉమ్మడి నెల్లూరు జిల్లాను వీడుతున్న సమయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఉద్వేగానికి గురయ్యారు. పార్టీ సీనియర్ నేతలను హత్తుకొన్న యువనేత లోకేష్ జిల్లాలో టిడిపి జెండా రెపరెపలాడించాలని కోరారు. నెల్లూరు జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. 31రోజులపాటు తనను కుటుంబసభ్యుడి మాదిరిగా ఆదరించి ఆతిధ్యమిచ్చిన నెల్లూరు జిల్లా ప్రజలకు యువనేత లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక నెల్లూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటు ద్వారా రుణం తీర్చుకుంటానని చెప్పారు.

# ప్రకాశంజిల్లాలో లోకేష్‌కు అపూర్వస్వాగతం



ఉమ్మడి నెల్లూరు జిల్లాలో విజయవంతంగా యువగళం పాదయాత్ర పూర్తిచేసిన యువనేత లోకేష్ శనివారం సాయంత్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టారు. కందుకూరు నియోజకవర్గ సరిహద్దుల్లోని రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద యువనేత లోకేష్‌కు ఉమ్మడి ప్రకాశం జిల్లా అపూర్వ స్వాగతం పలికారు. కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు దామ చర్ల జనార్ధన్, నూకసాని బాలాజీ, గొట్టిపాటి రవి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎం.ఎం.కొండయ్య, బి ఎన్ విజయ్‌కుమార్, పోతుల రామారావు, దివి శివరాం, ఇంటూరి రాజేష్, మాల్యాద్రి, ఎరిక్షన్ బాబు, ముత్తమల అశోక్‌రెడ్డి తదితరులు యువనేతను స్వాగతించారు. భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో రాళ్లపాడు ప్రాజెక్టు పరిసరాలు కిటకిటలాడాయి. భారీ కటౌట్లతో ఏర్పాటుచేసిన స్వాగత ద్వారాలు, గజమాలలు, బాణాసంచా మోతలు, డప్పుశబ్దాలతో నారా లోకేష్‌కి టిడిపి నాయకులు, కార్యకర్తలు. ఘన స్వాగతం పలికారు. కందుకూరు నియోజకవర్గంలో అడుగడుగునా యువనేతకు జనం నీరాజనాలు పలికారు. దారిపొడవునా యువనేత లోకేష్‌తో ఫోటోలు దిగేందుకు జనం ఎగబడ్డారు. లోకేష్‌ను చూసేందుకు మహిళలు,యువకులు, చిన్నారులు పెద్దఎత్తున తరలివచ్చారు.మార్గమధ్యలో వివిధ వర్గాల ప్రజలు లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు. 155వరోజు యువనేత లోకేష్ 17.9 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2057.3కి.మీ. మేరపూర్తయింది. ఆదివారం సాయంత్రం వలేటివారిపాలెంలో జరిగే బహిరంగసభలో లోకేష్ ప్రసంగిస్తారు.



# చర్చి రోడ్డును తారురోడ్డుగా మార్చాలి: మర్రిగుంట గ్రామస్తులు

ఉదయగిరి నియోజకవర్గం మర్రిగుంట గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మర్రిగుంట నుండి వెలిగంట్ల చర్చి రోడ్డును తారురోడ్డుగా మార్చాలి. మా గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి మంచినీరు అందించాలి. గ్రామంలో డ్రైనేజీల్లో మురుగునీరు పేరుకుపోయింది. మా గ్రామంలో 2,500మీటర్ల సీసీ రోడ్లు నిర్మించాలి. మా గ్రామంలో పొలం వెళ్లేందుకు అవసరమైన రోడ్లు వేయాలి. ఆంజనేయస్వామి విగ్రహం నుండి చర్చి వరకు రోడ్డు వేయాలి. విగ్రహం వద్ద కరెంటు సదుపాయం ఏర్పాటు చేయాలి. మా గ్రామంలో కరెంటు సమస్యలు అధికంగా ఉన్నాయి. మా గ్రామంలో జెడ్పి హైస్కూలుకు ప్రహరీగోడ నిర్మించాలి.

### మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం

జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామీణాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, కరెంటు, మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. పంచాయతీలకు చెందిన రూ.9వేల కోట్లను జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది. టీడీపీ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో25వేల కిలోమీటర్ల సీసీరోడ్లు, 30లక్షల ఎల్.ఈ.డీ వీధి దీపాలు వేశాం. టిడిపి అధికారంలోకి వచ్చాక మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం, కరెంటు సమస్యలు పరిష్కరిస్తాం. ప్రతిఇంటికీ తాగునీటి కుళాయి అందజేసి, 24/7 స్వచ్ఛమైన నీరు అందజేస్తాం.

# మంచినీటి సమస్య తీర్చాలి

**రెణమాల ముస్లింలు**

ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం రెణమాల గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో మంచినీటి సమస్య అధికంగా ఉంది. రెండు రోజులకు ఒకసారి మంచినీరు వస్తోంది, ఇవి తాగడానికి ఉపయోగపడడం లేదు. మినరల్ వాటర్ కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తోంది. కొంతమంది కొనుక్కోలేక కలుషిత నీరు తాగి రోగాలబారిన పడుతున్నారు. మా గ్రామంలోని ఈద్గాకు ప్రహరీ నిర్మించి నమాజ్ చేసుకునేందుకు సౌకర్యం కల్పించాలి. మా గ్రామంలో హైస్కూల్ ఏర్పాటు చేసి మా పిల్లలు పక్క గ్రామాలకు వెళ్లకుండా చూడాలి. మైనారిటీలకు సబ్సిడీ లోన్లు ఇప్పించి ఆర్థిక తోడ్పాటునందించాలి. మా గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలి.

### ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తాం

సంక్షేమ కార్యక్రమాలకు లక్షలకోట్లు ఖర్చుపెడుతున్నామని డబ్బాలు కొట్టుకుంటున్న ముఖ్యమంత్రి... గ్రామీణ ప్రాంతాల్లో గుక్కెడు నీళ్లు ఇవ్వలేకపోవడం దారుణం. గత నాలుగేళ్లుగా మైనారిటీల సంక్షేమాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే వాటర్ గ్రిడ్ ఏర్పాటుచసి ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. గ్రామంలో విద్యార్థులను సంఖ్యకు అనుగుణంగా హైస్కూలు, ఈద్గా ప్రహరీగోడ నిర్మాణం చేపడతాం. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేసి ముస్లింలకు స్వయం ఉపాధి రుణాలను అందజేస్తాం.



# చెరువుకు నీరు అందించాలి

**నేకునంపేట గ్రామస్తులు**

ఉదయగిరి నియోజకవర్గం నేకునంపేట తూర్పుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 300 కుటుంబాలు నివసిస్తున్నాయి, మేమంతా వ్యవసాయంపై మేం అధారపడి జీవిస్తున్నాం. రెణమాల ట్యాంక్ గా పిలిచే చెరువు చెరువు కింద 1,300 ఎకరాల్లో వరి, పత్తి పంటలు పండిస్తున్నాం. ఈ చెరువుకు నీరు అందించాలి. కొండాపురం టు కొమ్మి రోడ్డులోని పార్లపల్లి వరకు రోడ్డు వేయాలి. దీనివల్ల 10కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రవాణా సౌకర్యం సులభమవుతుంది. తూర్పుపాళెం నుండి రెణమాల వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

### రైతుల కష్టాలు తొలగిస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చిన్ననీటి వనరులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గత నాలుగేళ్లుగా గ్రామీణరోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. గత టిడిపి హయాంలో చిన్ననీటి వనరుల అభివృద్ధికి నీరు-ప్రగతి కింద రూ.18,265 కోట్లు ఖర్చుచేశాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణరోడ్లు, పుంతరోడ్ల నిర్మాణం చేపడతాం. రెణమాల చెరువుగు సాగునీరు అందజేసి, రైతుల కష్టాలు తొలగిస్తాం.

# కాలువ మరమ్మతులు చేయించాలి: పెంట్రాల గ్రామస్తులు

ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం పెంట్రాల పంచాయితీ చీమలపెంట గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నారా లోకేష్ ను కలిసిన కందుకూరు నియోజకవర్గం, పెంట్రాల పంచాయతీ, చీమలపెంట గ్రామస్తులు. మా గ్రామంలోని రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా 10గ్రామాల పరిధిలో సుమారు 4వేల ఎకరాలకు సాగు నీరు అందుతోంది. వైసీపీ ప్రభుత్వం రిజర్వాయర్ కు సంబంధించిన ఎడమ కాలువ గేటు మరమ్మతులు చేయలేదు. కాలువకు అవసరమైన పూడికతీత పనులు కూడా ఏమీ చేపట్టలేదు. ఏ పని చేసినా ఆ భారాన్ని రైతులపై మోపి ఇబ్బందిపెడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక కాలువ మరమ్మతులు, పూడికతీత పనులు నిర్వహించాలి.

### మరమ్మతులు, పూడికతీత పనులు చేపడతాం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. జగన్ సర్కారు నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య డ్యామ్, పులిచింతల గేట్లు, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోయాయి. గత టిడిపి హయాంలో ఇరిగేషన్‌పై రూ.68,294 కోట్లు ఖర్చుచేశాం. చిన్ననీటి వనరుల అభివృద్ధికి నీరు-ప్రగతి కింధ 18,265 కోట్లు వెచ్చించాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమకాల్వ గేట్ల నిర్మాణం చేపడతాం. రాష్ట్రవ్యాప్తంగా కాల్వల మరమ్మతులు, పూడికతీత పనులు చేపట్టి రైతుల కష్టాలు తీరుస్తాం.



# ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి కక్షగట్టి వేధిస్తున్నారు!

- మా భూములు లాక్కొని తప్పుడు కేసులు బనాయించారు
- నారా లోకేష్ ఎదుట లింగసముద్రం దళితుల ఆవేదన

మేము తెలుగుదేశంపార్టీ సానుభూతి పరుల మన్న కక్షతో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మమ్మల్ని పని గట్టుకుని వేధిస్తున్నారు, మాకు ఇచ్చిన చెట్టుపట్టాల ను రద్దుచేయించారు, అదేమని ప్రశ్నించినందుకు మాపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కందుకూరు నియోజకవర్గం లింగ సముద్రం దళితులు యువనేత లోకేష్ ఎదుట వాపోయారు. లింగసముద్రంకు చెందిన దళిత నాయకుడు గాలంకి ప్రసాద్ నేతృత్వంలో బాధిత దళితులు యువనేత లోకేష్‌ను కలిసి తమ బాధల ను చెప్పుకున్నారు. 2015లో గత టిడిపి ప్రభుత్వం లింగసముద్రం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.3-8లో వనం-మనం పథకం కింద ఒక్కొక్కరికి 1.40 సెంట్ల చొప్పున 120మంది దళితులకు చెట్టుపట్టా లు ఇచ్చారు. అందులో మామిడి మేము మామిడి మొక్కలు వేసి సంరక్షించుకుంటున్నాము. 2019లో ప్రభుత్వం మారగానే మా చెట్టు పట్టాలను రద్దు చేశారు. మేం హైకోర్టుకు వెళ్లగా మాకు అనుకూ లంగా తీర్పువచ్చింది. మేము టిడిపి సానుభూతి పరులమని కక్షగట్టి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వత్తిడితో ఎమ్మార్వో మాకు పట్టాలు ఇచ్చిన ప్రాంతంలో చెట్లు లేవని నివేదిక పంపారు. దీనిపై మేము నిరసన తెలపడానికి ప్రయత్నించగా, అరెస్టుచేసి 14 రోజు లు రిమాండ్ విధించారు. మా ట్రాక్టర్ ను సీజ్ చేసి ఆరునెలలపాటు స్టేషన్ లోనే ఉంచారు. ఎమ్మెల్యే అరాచకాల నుంచి మాకు రక్షణ కల్పించి, మా భూములు, చెట్లు మాకు దక్కేవిధంగా సహకారం అందించాలని వారు కోరారు.

### అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దళితులపై తీవ్రమైన అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. ఎపి చరిత్రలో తొలిసారిగా దళి తుల భూమి విస్తీర్ణం తగ్గిపోయిందని గణాంకాలు చెబుతున్నాయి. దళితులకు చెందిన 12వేల ఎకరాల ఎసైన్డ్ భూములను జగన్ ప్రభుత్వం బలవంతంగా లాగేసుకుంది. తమకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిన దళితులపై ఉక్కుపాదం మోపుతోంది. దళితులకు చెందాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని అన్యాయం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లింగసముద్రం దళితుల భూమిని వారికి అప్పగించేలా చర్యలు తీసుకుంటాం. దళితులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తేస్తాం. దళితులను పనిగట్టుకుని వేధించిన పోలీసు అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటాం.



## మా సమస్యల్ని పరిష్కరించాలి

**లింగసముద్రం, బలిజపాలెం ప్రజలు**

కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం బలిజపాలెం ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 300 కుటుంబాలు నివసిస్తున్నాం. గ్రామంలో హిందువులకు శ్మశానవాటిక లేదు. బలిజలకు కమ్యూనిటీ హాలు లేదు. 11కేవీ విద్యుత్ లైను తీగలు బాగా కిందికి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి. ఈ లైన్లను గ్రామం బయటినుండి వెళ్లేలా మళ్లించే చర్యలు తీసుకోవాలి. గ్రామంలో సీసీ రోడ్లు లేక వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

### బలిజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం

జగన్ ప్రభుత్వం కాపులు, బలిజల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసింది. గత ప్రభుత్వంలో మంజూరుచేసిన కాపు, బలిజల కమ్యూనిటీ హాళ్లను కూడా ఈ ప్రభుత్వం నిలిపివేసింది. జగన్ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి కల్పించారు. టిడిపి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు, 30లక్షల విద్యుత్ దీపాలు ఏర్పాటుచేశాం. మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## చెరువులకు నీరు అందించాలి

**లింగసముద్రం రైతులు**

కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం లింగసముద్రం రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా ప్రాంతంలో రాళ్లపాడు ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు నుండి లింగసముద్రం కొత్తచెరువు, పాతచెరువు, విశ్వనాథపురం చెరువులకు నీరు రావడం లేదు. ఈ చెరువుల కింద పంటలు పండాల్సిన వేలాది ఎకరాల భూమి నేడు బీడు భూములుగా మారాయి. వర్షాధార పంటలు కూడా పండే పరిస్థితులు లేవు. రైతులు కూలీలుగా మారి, భూములను వదులుకుని ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు వలసలు వెళు తున్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు గేటు నుండి నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు ఇస్తే మా భూములకు నీరు అంది పంటలు పండించడానికి ఉపయోగకరంగా ఉంటుంది. మీరు అధికారంలోకి వచ్చాక రాళ్లపాడు ప్రాజెక్టు నుండి చెరువులకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

### ప్రతిఎకరాలకు సాగునీరు అందిస్తాం

జగన్ అండ్ కోకు దోచుకోవడం, దాచుకోవడం తప్ప రైతుల సమస్యలపై శ్రద్ధలేదు. రైతుల కోసం గత ప్రభుత్వంలో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు కరెంటు బిల్లులు కట్టలేక మూలనబెట్టిన దివాలాకోరు ప్రభుత్వమది. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాళ్లపాడు ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపడతాం. లిఫ్ట్ ద్వారా సమీప గ్రామాల చెరువులకు నీరందించే అంశాన్ని పరిశీలిస్తాం. నీరులేక రైతుల పొలాలు ఎండిపోయే పరిస్థితులను రానీయం, ప్రతిఎకరాలకు సాగునీరు అందిస్తాం.



చైతన్యరథం









## నారా లోకేష్‌కు ఘన వీడ్కోలు

ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కందుకూరు నియోజకవర్గ సరిహద్దుల్లో రాళ్లపాడు ప్రాజెక్టువద్ద యువనేత నారా లోకేష్ ఘనంగా వీడ్కోలు పలికారు.





















# సింహపురిలో యువనేత లోకేష్ సింహగర్జన

- ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కాకపుట్టించిన యువగళం!
- 31రోజులపాటు 459 కి.మీ.ల మేర సాగిన పాదయాత్ర
- వైసీపీ కంచుకోటల్లో యువనేత యాత్రకు అనూహ్య స్పందన



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా 5కోట్లమంది ప్రజల ఆశీస్సులతో జనగళమే యువగళమై మహోజ్వలంగా సాగుతున్న యువనేత నారా లోకేష్ పాదయాత్ర ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నెల రోజులపాటు ప్రకంపనలు సృష్టించింది. ఇప్పటివరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా భావిస్తున్న నెల్లూరు జిల్లాలో యువనేత పాదయాత్ర జన సునామీని తలపించింది. పాదయాత్రకు సంఘీభావం తరలివచ్చిన జన ప్రభంజనాన్ని చూసి అధికారపార్టీ గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. పాత నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 459 కి.మీ.మేర యువగళం పాదయాత్ర అప్రతిహతంగా కొనసాగింది. ఉమ్మడి జిల్లాలో 31రోజుల పాటు 30 మండలాలు/మున్సి పాలిటీలు, 292గ్రామాల మీదుగా పాదయాత్ర సాగింది. వివిధ వర్గాలతో 36 ముఖాముఖి సమావేశాలు, 5చోట్ల రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్‌లో మహాశక్తితో లోకేష్ పేరిట మహిళలతో నిర్వహించిన భారీ సభ యువగళానికే హైలైట్‌గా నిలచింది. 31రోజుల సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలనుంచి సమస్యలు వెల్లువెత్తాయి. వేలాదిమంది ప్రజలు యువనేతను కలిసి రాక్షసపాలనలో తాముపడుతున్న ఇబ్బందులను తెలియజేయగా, వివిధవర్గాల నుంచి రాతపూర్వకంగా 559వినతులు యువనేతకు అందాయి. యువగళం పాదయాత్ర 153వరోజు కావలి నియోజకవర్గం కొత్తపల్లిలో 2వేలకి.మీ.ల మైలురాయికి చేరుకోవడం జిల్లాలో మరపురాని ఘట్టం.

ఆత్మకూరు నియోజకవర్గం మొదలు ఉదయగిరి వరకు అన్నిచోట్ల ప్రజలు యువనేతకు బ్రహ్మరథం పట్టారు. నెల్లూరు రూరల్, సిటీల్లో జరిగిన యువగళం పాదయాత్రకు కనీవినీ రీతిలో జనం హాజరు కావడం ఇంటిలిజెన్స్ వర్గాలను సైతం నివ్వెరపర్చింది. అడుగడుగునా మహిళలు, యువకులు, వృద్ధులు యువనేతకు కుటుంబసభ్యుని మాదిరిగా ఆత్మీయ స్వాగతం పలుకుతూ తాముఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకున్నారు. అధికారపార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఆధారాలతో సహా ఎండగట్టి ప్రత్యర్థుల నోటమాట రాకుండా చేశారు. నెల్లూరులో మాజీ మంత్రి అవినీతిని ఎండగడితే సమాధానం చెప్పలేని అనిల్ కుమార్ వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు. అందుకు సమాధానంగా యువనేత లోకేష్ మరుసటిరోజు ఏకంగా డాక్యుమెంట్లు విడుదలచేసి దమ్ముంటే బహిరంగచర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. నెల్లూరు సిటీలో జరిగిన బహిరంగ సభలో సిల్లీ బచ్చా అంటూ లోకేష్ చేసిన సింహగర్జన వైసీపీ నేతలకు కంటిమీద కునుకులేకుండా చేసింది. వ్యవసాయమంత్రి కాకాణి గోవర్థన్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి లాంటి అవినీతి అనకొండల అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి సంచలనం సృష్టించారు. సమాధానం చెప్పలేని వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు యువనేతపై వ్యక్తిగత విమర్శల దాడికి దిగారు.

## సెల్ఫీ ఛాలెంజ్‌తో వైసీపీ నేతల ఉక్కిరిబిక్కిరి

యువనేత పాదయాత్ర సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసినఅభివృద్ధి, వైసీపీప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ యువనేతలోకేష్ విసురుతున్న సెల్ఫీఛాలెంజ్‌లు అధికారపార్టీ నాయకులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అధికారపార్టీ అవినీతిని కూడా ఈకార్యక్రమం ద్వారా ఎండగడుతుండటంతో ఈ కార్యక్రమం ప్రజలను ఆలోచింపజేస్తోంది.

జనప్రభంజనం మధ్య ఉమ్మడి నెల్లూరు జిల్లా పొడవునా సాగినపాదయాత్రలో లోకేష్ ఇచ్చిన కొత్త నినాదాలు యాత్రలో పాల్గొన్న వారినే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమందిని ఉత్తేజ పరిచాయి.

## లోకేష్ ఇచ్చిన కొత్త నినాదాలు:

1.జగన్ ఫిష్ ఆంధ్ర... యువత భవిత ఫినిష్ ఆంధ్ర! 2.జగన్‌రెడ్డి ధనదాహం...ప్రకృతి వనరుల విధ్వంసం! 3.శిలాఫలకాలపై ఉన్న శ్రద్ధ పనులపై లేదేమి ప్రసన్నా! 4.డ్రెయిన్లను కూడా వదలని వైకాపా బకాసురులు! 5.ప్రజలకు ఉపయోగపడే పని ఒక్కటైనా చేశావా జగన్?! 6.అందుకే రైతు బాంధవుడు చంద్రన్న! 7.విజనరీ పాలనకు, విధ్వంసకుడి అరాచకానికి నిలువుటద్దం ఫ్యాక్స్ కాన్! 8).పబ్లిసిటీపై తప్ప పనులపై శ్రద్ధ ఏది జగన్?!

## ప్రతి 100 కి.మీ.లకు ఓ వరం

యువనేత పాదయాత్ర సందర్భంగా ప్రతి వంద కి.మీ.లకు అభివృద్ధి కార్యక్రమానికి ఓ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ సరికొత్త సాంప్రదాయానికి తెరలేపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ప్రకటించిన సంబంధిత కార్యక్రమాన్ని అమలుచేస్తామని చెబుతున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 5శిలాఫల కాలను యువనేత ఆవిష్కరించారు.

ఉమ్మడి నెల్లూరు జిల్లావ్యాప్తంగా సాగిన పాదయాత్రలో ఎక్కడికక్కడ మంత్రులు,ఎమ్మెల్యేలు ఇతర నేతల అవినీతిని ఎండగట్టారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలను బట్టి వాటి పరిష్కారానికి హామీలు ఇచ్చారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మైలురాళ్లు

126వ రోజు(14-6-2023)యువగళం పాదయాత్ర ఎస్ పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం మర్రిపాడు మండలం చుంచులూరు వద్ద 1600కి.మీ మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా చుంచులూరులో హార్టికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుకి యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనిద్వారా ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులకి అన్నివిధాలా మేలు జరుగుతుంది.

యువగళం పాదయాత్ర 132వరోజు (20-6-2023) యువగళం పాదయాత్ర తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం డక్కిలిలో 1700 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా డక్కిలిలో ఆప్కో హ్యాండ్లూమ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల ఈ ప్రాంత చేనేతలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

యువగళం పాదయాత్ర 138వరోజు (26-6-2023) గూడురు నియోజకవర్గం గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలం అరవపాలెం వద్ద 1800 కి.మీ. మజిలీకి చేరుకుంది. ఈ సందర్భంగా లోకేష్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో ఆక్వారైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని హామీ ఇస్తూ, శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. వైసిపి పాలనలో కుదేలైన ఆక్వారంగానికి మేము అందించబోయే ప్రోత్సాహకాలు ఊతమిస్తాయని తెలిపారు.

యువగళం పాదయాత్ర 147వరోజు (5-7-2023) కోవూరు నియోజకవర్గం సాలుచింతలలో 1900 కి.మీ. మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చాక రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి కోవూరు నియోజకవర్గవ్యాప్తంగా ప్లాట్ ఫారాలు నిర్మిస్తానని హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల ఈ ప్రాంత వరి రైతాంగం పండించిన ధాన్యం నాణ్యత మెరుగుపడి మార్కెట్‌లో మంచి ధరకు విక్రయించుకోవడానికి అవకాశం కలుగుతుంది.

యువగళం పాదయాత్ర 153వరోజు (11-7-2023) కావలి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి వద్ద చారిత్రాత్మక 2వేల కి.మీ. మజిలీకి చేరుకుంది. ఈ సందర్భంగా కొత్తపల్లిలో అక్వారైతులకు చేయూతనిచ్చే ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుకు హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## సెల్ఫీ విత్ లోకేష్‌కు అనూహ్య స్పందన

యువగళం సందర్భంగా తనకోసం వచ్చే అభిమానులను నిరాశపర్చకుండా తానుబసచేసిన ప్రాంతాల్లో పాదయాత్రకు బయలుదేరే ముందు నిర్వహిస్తున్న సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 31రోజులపాటు జరిగిన పాదయాత్రలో 50వేలమంది యువనేతను కలిసి ఫోటోలు దిగారు. యువనేతతో ఫోటోలు దిగిన అభిమానులకు వారి ఫోన్లకే ఫోటోలు వెళ్లేవిధంగా అధునాతన ఫ్రీ మేజిక్ ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా ఫోటోలు దిగిన అభిమానులు తమ ఫోటోకోసం వెదుక్కునే అవసరం లేకుండా పాదయాత్రలో ఇచ్చే కార్డును స్కాన్ చేసినట్లయి తే ఫోన్‌కే ఫొటో వచ్చేస్తుంది. నెల్లూరు సిటీలో అత్య ధికంగా ఒకేరోజు 2వేల 500మంది యువనేతతో ఫోటోలు దిగారు.

సంపాదకీయం

చైతన్యరథం

# మహిళల భవితను మలుపు తిప్పనున్న మహాశక్తి!

1983లో తెలుగుదేశం స్థాపనే ఒక మహిళా చైతన్య పూరితమైన శంఖారావం అనిచెప్పాలి. మహిళా ప్రగతిని నలుదిశలా వ్యాప్తి కోసం పురుడు పోసుకున్న రాజకీయ ప్రస్తానంలో మహిళా లోకానికి ఎన్నో అద్భుతమైన కానుకలు అందించింది తెలుగుదేశం పార్టీ. చరిత్రలో మహిళకు సముచితస్థానమే కాదు. ఇంటిని సమర్థవంతంగా నిడిపే మహిళ, రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. ఆస్తిహక్కులో సగభాగం, రాజకీయాల్లో కీలక స్థానం, పదవుల్లో ప్రముఖ స్థానం, స్థానిక ప్రజా పరిపాలనలో యాభై శాతం భాగస్వామ్యం వంటివి తెలుగుదేశం ఆవిర్భావంతోనే మొదలు అయ్యాయి. ఎవరు అవునన్నా కాదన్నా. ఆనాడు ఇంటి నుండి మహిళలు బయటకు రావడమే అంటేనే భయపడే పరిస్థితి. ఆ పరిస్థితి నుండి మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన కల్పించిన మొదటి పార్టీ తెలుగుదేశం. మహిళలు రాజకీయాలు అన్న చర్చ తప్ప ఆ చర్చలో మహిళలు పాల్గొన్న పరిస్థితి తక్కువ. ఆ పరిస్థితి నుండి మహిళలు గర్వంగా ప్రపంచాన్ని చూసారు అంటే అది తెలుగుదేశం పుణ్యమే అని చెప్పాలి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాధారిత పనులు తప్ప విద్య, ఉద్యోగం అంటే అవి అంటరానివిగా, వాటికి తాము తగము అన్నట్లుగా, అంత స్థోమత తమకు లేదన్నట్లుగా ఉండేవి వారి ఆలోచనలు .తెలుగువారి ఆత్మగౌరవమే కాదు మహిళల అత్మగౌరవాన్ని కూడా నిలబెట్టింది తెలుగుదేశం పార్టీనే అని చెప్పాలి. ఆనాడు చట్టసభల్లో ఒకరో, ఇద్దరో మహిళలు ఉండేవారు. ఇక స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వున్నా వారు ఇంటికే మరిమితం భర్తచాటు రాజకీయాలకు నిశానిగా ఉండేవారు. ఆ తర్వాత 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత మహిళా చైతన్యం మరింత వెల్లి విరిసింది. డ్వాక్రా సంఘాల నిర్మాణంతో మహిళల్లో ఆత్మ విస్వాసం, స్వశక్తి పెరిగి ఆర్థిక పురోగతికి బాటలు వేసింది. మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఇంట్లో మహిళే నిర్ణయాధికారిగా ఎదిగేందుకు కారణమయింది తెలుగుదేశం పార్టీనే. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మ్యానిఫెస్టోలో మహిళల కోసం పొందుపర్చిన ప్రతి అంశాన్ని చంద్రబాబు అమలు చెయ్యడానికి వెనకాడరు. మహిళలు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి సాధించినప్పుడే పేదరికం అంతమవుతుందని, నేటి సంక్షోభంలో మహిళలకు ఆర్థిక రక్షణ కల్పించి స్వావలంబన దిశగా అవకాశాలను అన్వేషించాలని మహిళలకు భవిష్యత్ గ్యారెంటీ పేరుతో మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు చంద్రబాబు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు మనస్సులో వినూత్నమైన కొంగొత్త పథకాలకు కొదవ వుండదు. మహిళలకు దన్నుగా నిలబడి వారి జీవితాల్లో కొంగొత్త వెలుగులను నింపాలన్న సంకల్పంతో మహాశక్తి పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మహిళాభివృద్ధిపై తనకున్న చిత్త శుద్ధిని చంద్రబాబు మరోసారి రుజువు చేశారు. సమాజంలో మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించి శక్తివంతంగా తీర్చిదిద్దాలని, మహిళాశక్తిని మహాశక్తిగా మార్చాలని చంద్రబాబు సంకల్పించారు. భవిష్యత్ గ్యారెంటీ పేరుతో మహానాడు వేదికగా ఎన్నికల మేనిఫెస్టోను ప్రత్యేకంగా మహిళల కోసం తీసుకు రావడం చారిత్రాత్మక నిర్ణయం. ఆడబిడ్డనిధి కింద నెలకు రూ.1,500 చొప్పున 18 ఏళ్ళ నుండి 59ఏళ్ల వయస్సున్న మహిళలకు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించి మొదటి సారి దీని అమలుకు చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేశారు. 2024 ఎన్నికలో అధికారంలోకి వచ్చి ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. మహిళలను మరింత గౌరవించాలన్న సంకల్పంతో అమ్మకు వందనం పేరుతో ఆ కుటుంభంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 చొప్పున తల్లుల ఖాతాలో ఆ డబ్బులు జమ చెయ్యనున్నారు. గతంలో దీపం పథకం కింద 60లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి పేదల ఇళ్ళలో వెలుగులు నింపిన చంద్రబాబు.. మరోసారి దీపం పథకం కింద అర్హత ఉన్న ప్రతి మహిళకు ఏడాదికి 3సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. అట్లాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ పథకం ద్వారా రూరల్ ప్రాంతాల్లోని ఆర్‌టిసి బస్సుల్లో మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. మ్యానిఫెస్టోలో ఇలాంటి పథకాలను పెట్టి అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించడంతో ప్రతి తెలుగింటి ఆడపడుచు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలు తెలుగుదేశంపార్టీకి ఓట్ల వర్షం కురిపించనున్నారు. ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు, కొర్రీలు లేకుండా అర్హులైనా వారందరికి సంక్షేమ పథకాలు అందించాలని చంద్రబాబు నిర్ణయించడం శుభపరిణామం. ఈ పథకాలు మహిళల భవిష్యత్ కు,వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహద పడగలవు. సంక్షేమం- అభివృద్ధి- సామాజిక న్యాయం చంద్రబాబు ఆదేశిక సూత్రాలు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తారు . ప్రగతికి నిజమైన అర్థాన్నిచ్చేది జనసంక్షేమం అంటారు చంద్రబాబు. అధికారంలోకి వస్తే పెద్ద ఎత్తున సంక్షేమ యజ్ఞం చేపట్టనున్నట్లు మహానాడు మినీ పెస్టో తెలియ జేస్తుంది. తెలుగుదేశం ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీ మహిళల సాధికారకతకు అమలు చేసిన పథకాలు ఒక సారి పరిశీలిస్తే మగవారితో సమానంగా ఆస్తి హక్కు,తిరుపతి లో పద్మావతి మహిళా యూనివర్సిటీ,రాజకీయాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు,డ్వాక్రా మహిళా సంఘాలు ఏర్పాటు, మహిళా కమీషన్ ఏర్పాటు.దేశంలోనే తొలి మహిళా స్పీకర్ నియామకం, దేశంలో మొదటిసారి మహిళా పార్లమెంట్ సద్దస్సు, మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, మహిళా కండక్టర్ల నియామకం, రైతుబజార్లు, జనరిక్ షాపులు,ఇసుక ర్యాంపులు నిర్వహణ బాధ్యతలు మహిళలకే అప్పగించడం, దీపం పథకం కింద 61లక్షల మంది పెద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు,డ్వాక్రా ఋణ మాఫీ కింద రూ.8,500 కోట్లు,పసుపు కుంకుమ కింద రూ.10,000 వేలకోట్లు,వడ్డీ రాయితీ రూ.2514 కోట్ల సాయం,వితంతు పెంషన్లు, 35 ఏళ్ళు దాటిన మహిళలకు మాస్టర్ హెల్త్ చెకప్ పేరుతో 11రకాల ఉచిత వైద్య పరీక్షలు,అన్న అమృత హస్తం కింద 27 లక్షల మంది గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, నవజాత శిశువులకు ఎన్టీ ఆర్ బేబీ కిట్లు,తల్లి బిడ్డా ఎక్స్ ప్రెస్, గర్భిణీలకు ఆర్థిక సాయం,8-9-10వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళ పంపిణీ, పుట్టిన ఆడబిడ్డకు బ్యాంకులో రూ.5వేలు డిపాజిట్ చేసి, 12 ఏళ్ల వరకు వుంచి వడ్డీ వచ్చేలా 1997లో బాలికా సంవరక్షణ పథకం, రక్ష పథకం కింద స్కూల్ విద్యార్థినులకు శానీటరీ న్యాప్కిన్లు, సామూహిక శ్రీ మంతాలు, అన్న ప్రాసనలు, పెళ్లి కానుక కింద ఆర్థిక సాయం, మహిళా భద్రతకు ఫోర్త్ లయన్ యాప్, షీ టీమ్‌ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు అమలుతో మహిళల్లో చైతన్య స్ఫూర్తిని రగిలించి,వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించి మహిళల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాలుగేళ్లుగా జగన్‌రెడ్డి రాక్షస పాలనలో విసిగిపోయిన మహిళలకు చంద్రన్న పాలనతోనే స్వావలంబన చేకూరనున్నది. నాలుగేళ్ల జగన్‌రెడ్డి పాలనలో మహిళలకు కనీస అవసరాలు దూరమైయ్యాయి. ఫలితంగా మహిళలు పేదరికంలోకి జారిపోయారు. సంక్షేమం, అభివృద్ధి చేస్తామని ఎన్నికల సమయంలో మహిళలకు తాయిలాలు ప్రకటించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు. కుటుంబ భారాన్ని మోసే మహిళలపై నిత్యావసరాలు, గ్యాస్, వంటనూనెల ధరలన్నీ పెంచి కుటుంబ పోషణను పెనుభారంగా మార్చారు. మహిళలపై అఘాయిత్యాలు అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీని జగన్మోహన్‌రెడ్డి మొదటి స్థానంలో నిలబెట్టారు. జగన్ తెచ్చిన వాలంటీర్లు అసాంఘిక శక్తులుగా మారారు. వైసీపీ పాలనలో బాగా చదవడం కూడా పాపమైంది. వైసీపీ నాయకుల వేధింపులకు క్లాస్ ఫస్ట్ వచ్చే పలమనేరుకు చెందిన మైనారిటీ బాలిక మిస్బా ఆత్మహత్య చేసుకుంది. మద్యాన్ని ఏరులై పారిస్తూ మహిళ మాంగళ్యాలను తెంచుతున్నాడు. జగన్మోహన్రెడ్డి పరిపాలనలో మహిళల భద్రత గాలిలో దీపంలా మారింది. మహిళల రక్షణపై దృష్టి పెట్టని కారణంగా ఆంధ్రప్రదేశ్ మహిళలపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు అడ్డాగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు, దాడులు, అసభ్య ప్రవర్తన వంటి నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని కేంద్ర హెూంశాఖ వెల్లడించింది. అంతేకాదు జాతీయ నేరగణాంక నివేదిక ప్రకారం మహిళల ఆత్మగౌరవాన్ని కించ పరిచే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండటం ఆందోళన కలిగిస్తుంది. ఇంటినుండి బయటకు వెళ్లిన ఆడపిల్ల క్షేమంగా ఇంటికి వస్తుందనే నమ్మకం లేదు. రాష్ట్రాన్ని క్యాసీనోలు, పబ్‌లు, జూదాలు అర్ధనగ్న ప్రదర్శనలకు వేదికగా మార్చడంతో మహిళా లోకం సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చింది. ఇలాంటి దుర్మార్గపు పాలన నుండి మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పూర్ టూ రిచ్ పథకం కింద ప్రతి పేదవారిని సంపన్నులను చేయడమే లక్ష్యంగా చంద్రబాబు విజన్ రూపొందించడం జరిగింది. సంపద పెంచడం ఎలాగో తెలిసిన వారికే సంక్షేమం అమలు చేయడం తెలుస్తుంది. సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సమర్థత చంద్రబాబుకు మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా. అందుకే మహిళలంతా మహిళా శక్తులుగా మారి చంద్రబాబుకు అండగా నిలవాలి. అప్పుడే మహిళల భవితను మలుపుతిప్పనున్నది మహాశక్తి. రేపటి బాటకి వెలుగు మోముల మహాశక్తి.

చైతన్యరథం

# విద్యారంగం డమాల్




ఉట్టికెగరలేని అమ్మ ఆకాశానికి ఎగురుతానన్న చందంగా ఉంది మన విద్యారంగం భవితకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చెబుతున్న సూక్తులు. గురువారంనాడు విశ్వవిద్యాలయాల కులపతుల సమావేశంలో ఆయన మాట్లాడిన వ్యవహారం, వల్లించిన సూక్తులు నేల విడిచి సాము చేయటాన్ని తలపించాయి. ఈ వైఖరిపై వచ్చిన విమర్శలకు బదులుగా తన అక్రమ మానస పత్రిక కపట 'సాక్షి' నిన్నటి సంచికలో ఒక ఫుల్ పేజీ కథనాన్ని రాయించి విద్యారంగంలో తానెన్నో బృహత్తరమైన మార్పులు తెచ్చానని పూర్తి అసత్యాలను వండి వార్చారు. పనిలో పనిగా... మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై పరిశీలనకు నిలబడని అబద్ధాలు రాయించాడు ముఖ్యమంత్రి. ఆయన చెప్పకున్న గొప్పలు, చంద్రబాబుపై చేసిన ఆరోపణలలోని వాస్తవాలను పరిశీలిద్దాం.

## చంద్రబాబుపై ఆరోపణలు-వాస్తవాలు

**1. చంద్రబాబు యూనివర్శిటీల్లో తనవారిని నియమించుకున్నారు.**

వాస్తవం: గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 16 విశ్వవిద్యాలయాలకుగాను తొమ్మిదికి ఉప కులపతులుగా వెనుకబడిన వర్గాలకు చెందినవారిని నియమించారు. దీనికి భిన్నంగా జగన్ రెడ్డి 12 విశ్వవిద్యాలయాల ఉప కులపతుల పదవులను తన కులానికి చెందినవారినే నియమించారు.

**2. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో విశ్వవిద్యాలయాల్లో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకపోవడంతో వాటి పరిస్థితి దిగజారింది.**

వాస్తవం: 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం ఆ సమయంలో 1,385 యూనివర్శిటీ పోస్టులను భర్తీ చేశారు. విశేషమేమంటే.. గత నాలుగేళ్లల్లో తానెన్ని పోస్టులు భర్తీ చేశాడో జగన్‌రెడ్డి చెప్పే ధైర్యం చేయలేదు. ఎందుకంటే.. ఆయన ఒక్కటి కూడా నింపలేదు.

**3. ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు విశ్వవిద్యాలయాల నిధులను పక్కదారి పట్టించారు.**

వాస్తవం: ఈ ఆరోపణకు మద్దతుగా ఏ విశ్వవిద్యాలయం నిధులను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నారో ఒక ఉదాహరణ కూడా ఇవ్వలేదు జగన్ రెడ్డి తరపున వకాల్తా పుచ్చుకున్న కపట సాక్షి. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి చెందిన రూ.400కోట్లను బలవంతంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం లాక్కోవటం అప్పట్లో పెద్ద సంచలనం కలిగించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే ఆ నిధులను వారికి ఇచ్చానని అప్పటి ఉప కులపతి బహిరంగంగా చెప్పి వాటిని తిరిగి ఇవ్వాలని పెద్దల కాళ్లు,చేతులు పట్టుకోలేదా?

విశ్వవిద్యాలయాల తీరుతెన్నులు, పడిపోతున్న ప్రమాణలకు సంబంధించి వచ్చిన విమర్శలకు బదులుగా..దానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే కారణమని చెప్పే ప్రయత్నంలో మరోసారి బోర్లా పడింది కపట సాక్షి. వైసీపీ జెండాలను నీలిరంగు కండువాలు వేసుకొని మోస్తూ, పవిత్రమైన విశ్వ విద్యాలయాలను రాజకీయ వేదికలుగా మారుస్తూ, జగన్ రెడ్డికి భజంత్రీలుగా ఉండేవారిని ఉపకులపతులుగా నియమించి రోజురోజుకి వాటి ప్రతిష్టను దిగజారుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. ఈ స్థితిలో ఉన్న మన విశ్వవిద్యాలయాలను ఆక్స్‌ఫర్డ్‌స్థాయికి తీసుకుపోవాలనటం విడ్డూరంకాక మరేంటి?

అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఎన్నో సంస్కరణలు చేపట్టి విద్యారంగంలో పెనుమార్పులు తెచ్చామని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఘోషిస్తున్నారు. ఇది ఎంతవరకు నిజం?

## పాఠశాలల దుస్థితి :

పాఠశాలల్లో బోర్డు మీద రాసే సుద్దముక్కలు (చాక్ పీసులు), బోర్డులను శుభ్రంచేసే డస్టర్లు, పరిపాలనా నిర్వహణకు అవసరమయ్యే రిజిస్టర్‌లు కూడాలేని వాస్తవ పరిస్థితి జగన్‌రెడ్డి వల్లించే అసత్యాలను వెల్లడిస్తోంది. అయినా.. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ డిజిటల్ టీచింగ్, ట్యాబ్‌లు అంటూ హడావిడి చేస్తున్న జగన్‌రెడ్డి స్కూళ్లల్లో సుద్దముక్కలు కూడా లేని దైన్యతకు ఏం సమాధానం చెబుతాడు? స్కూళ్ల నిర్వహణకు, టాయిలెట్లకంటూ ప్రతి 'అమ్మ ఒడి' నుంచి ప్రతి సంవత్సరం రూ.2వేలు ఎందుకు లాక్కుంటున్నట్లు? ఆయన మాటలు, చేతల మధ్య ఉన్న వ్యత్యాసానికి ఈ పరిస్థితే అద్దంపడుతోంది.

గత నాలుగేళ్లలో కనీసం ఒక్క టీచర్‌ను కూడా నియమించకపోవటం జగన్‌రెడ్డి గొప్పగా చెప్పుకుంటున్న విద్యారంగ సంస్కరణలకు నిదర్శనమా? ప్రభుత్వ స్కూళ్ళ భవనాలకు పార్టీ రంగులు వేసుకోవడం సంస్కరణా? లోతుగా ఆలోచించ కుండా, తగిన నియామకాలు, శిక్షణ లేకుండా బలవంతంగా విద్యార్థులపై అంగ్ల మాధ్యమాన్ని రుద్దటం, డిజిటల్ బోధన ప్రవేశపెట్టటం సరైన సంస్కరణలా? పాఠశాలల్లో భారీస్థాయిలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికి వాటిని భర్తీ చేయకుండా విలీనం పేరుతో పెద్దగందర గోళం సృష్టించి వేలాది స్కూళ్ల మూసివేతకు దారితీసి తద్వారా వేలాదిమంది పేద విద్యార్థులను చదువుకు దూరం చేయటం ఉపయోగపడే సంస్కరణా? ఈనిర్వాకంతో గత రెండేళ్లలోనే ప్రభుత్వ పాఠశాలల్లో 8లక్షల మేరకు ప్రవేశాలు తగ్గిపోయాయని మూడు రోజుల క్రితమే తెలుగుదేశం పత్రికా సమావేశంలో వెల్లడిస్తే..కనీసం బాధ్యతతో స్పందించి వాస్తవాలను వెల్లడించలేని స్థితిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఉంటేఅయనేదో ఘనత సాధించారని కపట సాక్షి నమ్మబలికించే విఫల ప్రయత్నం చేసింది నిన్నటి సంచికలో.

## విశ్వవిద్యాలయాల తీరు:

పాఠశాలల పరిస్థితి ఈవిధంగా ఉంటే రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. కొద్దిరోజుల క్రితం నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం 2019లో 29వ ర్యాంకు సాధించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం నేడు 76కు దిగజారగా, నాడు 72వ ర్యాంకులో ఉన్న వెంకటేశ్వర యూనివర్శిటీ నేడు దాదాపు 50 ర్యాంకులు కిందకు దిగింది. గత నాలుగేళ్లుగా విశ్వవిద్యాలయాల్లో కనీసం ఒక్క పోస్టు కూడా నింపలేదు జగన్‌రెడ్డి.

అయినా గురువారం జరిగిన ఉప కులపతుల సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన అలవి కాని ఆలోచనలువారితో పంచుకున్నారు. విశ్వవిద్యాలయాల్లో 71శాతం పోస్టులు ఖాళీగా వున్న వాస్తవాన్ని విస్మరించి వాటిలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, వర్చువల్ రియాలిటీ,ఆగ్ మెంటెడ్ రియాలిటి వంటి అధునాతన కోర్సులను ప్రవేశపెట్టాలని హితబోధ చేశారు. దీంతోపాటు.. కునారిల్లుతున్న మన విశ్వవిద్యాలయాలను ప్రతిష్టాత్మకమైన అక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, హార్వర్డ్, ఎంఐటి వంటి ప్రపంచ అగ్రగామి విశ్వవిద్యాలయాలకు ధీటుగా తీర్చిదిద్దాలని.. ఇది తన విజన్ అని చెప్పుకొచ్చారు.

అంతవిజనే వుంటే ఫీజ్ రీయింబర్స్మెంట్, వసతి ఖర్చులకోసం ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు జగన్‌రెడ్డి అందిస్తున్న సాయం వేరేస్థాయిలో వుండేది. చంద్రబాబు సంవత్సరానికి 35వేల రూపాయలు ఇచ్చారని అంగీకరిస్తూ తన పాలనలో 90శాతం విద్యార్థులకు 30వేలే ఇస్తున్నాడు జగన్. ఈ ఫీజల్తో ఆక్స్ఫర్డ్ స్థాయి విశ్వవిద్యాలయాలు నడుస్తాయా? వసతి ఖర్చులకోసం సంవత్సరానికి 20 వేలిస్తానని సగటున 9వేలు ఇవ్వటం సంస్కరణ అవుతుందా?

నిజంగానే విద్యారంగంపట్ల, విద్యార్థులపట్ల తనకు అటువంటి విజన్(దార్శనికత) ఉంటే దాన్ని అధికారంలోకి వచ్చిన మొదట్లోనే వెల్లడించి ఇప్పటికే ఆచరణలో పెట్టి వుండాలిగానీ.. ఎన్నికలు తలుపు తడుతున్న తరుణంలో ఈ విజన్ ఎలా వచ్చింది? విశ్వవిద్యాలయాలను మెరుగుపరచాలన్న ఆలోచన మంచిదే. కానీ.. దానికి అవసరమైన ఆచార్యులు, అధ్యాపకులను నియమించకుండా,తగిన ఆర్థిక వనరులు కల్పించకుండా, విశ్వవిద్యాలయాల నిధులనే లాక్కుంటూ, వాటిని రాజకీయ శిబిరాలుగా మార్చేసి.. వాటిని అక్స్‌ఫర్డ్ స్థాయికి తీసుకెళ్లాలనటం ఆచరణ సాధ్యమేనా?

అలస్యంగా మేల్కొని, అనాలోచితంగా చేసే ఇట్టి ప్రసంగాలు సంస్కరణలు ఇకనైనా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గ్రహించాలి.

# మహిళలు.. మహాశక్తి.. దైవ నిర్ణయం

తెలుగుదేశంపార్టీ ఇటీవల రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ప్రధానాంశమైన 'మహాశక్తి' చైతన్య రథయాత్రను శుక్రవారం ప్రారంభించిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహిళల ప్రత్యేకత, వారి నిర్మాణాత్మక సామర్థ్యాలను గురించి వివరించి... సభకు భారీగా హాజరైన మహిళల ప్రశంసలు పొందారు. మహిళల ప్రత్యేకతను శాస్త్రీయత ఆధారంగా వివరిస్తూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో విధ్వంసానికి గురైన నవ్యాంధ్రను పునర్నిర్మించే బాధ్యతను రాష్ట్ర వ్యాప్తంగా 5కోట్ల ప్రజానీకంలో సగభాగమైన మహిళలు చేపట్టాలని కోరుతూ వారికి ఆ శక్తి ఉందని వివరించారు.

మనిషి మెదడులో కుడి,ఎడమ భాగాలుంటాయని మగవారిలో ఎడమ భాగం బలీయంగా పనిచేస్తే ఆడవారిలో కుడి మెదడు ఎక్కువ శక్తివంతంగా ఉంటుందని, ఈ తేడా వలన మహిళల్లో కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయని శాస్త్రీయంగా నిరూపితమైందని ఆయన వివరించారు. సంయమనంతో లోతైన అలోచన చేయటం, పనితీరు, వివిధ విషయాలను విడమరచి చెప్పటాన్ని కుడి మెదడు నియంత్రిస్తుందని చంద్రబాబు అన్నారు. ఈవిధంగా మహిళలకు ప్రత్యేకమైన ఈ లక్షణాలు పిల్లలను బాధ్యులుగా తీర్చటానికి ఎంతో అవసరమైనందున దేవుడు వారిని తల్లులుగా సృష్టించాడని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు భావి నిర్మాణ బాధ్యతలో మహిళలకు సహజంగా అబ్బిన లక్షణాలు జగన్ పాలనలో అస్తవ్యస్తమైన నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి ఎంతో ఉపకరిస్తాయని చంద్రబాబు తెలిపారు.

కనుకనే తాను మహిళల విశిష్టత దృష్ట్యా వారిని మరింత బలోపేతం చేయటం కోసం నాలుగు అంశాలతో కూడిన 'మహాశక్తి' పథకాన్ని ప్రకటించామని... ఈ వివరాలను రాష్ట్రంలోని మహిళలందరికి తెలియజేసి నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి తమవంతు కృషిచేసే విధంగా చైతన్యవంతుల్ని చేయాలని సభకు హాజరైన మహిళా నాయకులు, ప్రతినిధులను చంద్రబాబు కోరారు. ఈ మేరకు రాష్ట్రంలోని మహిళలంతా మార్పుకోసం 'మహాశక్తి సంకల్పం' చేపట్టాలని ఆయన కోరారు.

# జగన్ పాలన - నిరంతర ప్రజా పీడన

గత నాలుగేళ్లకు పైగా తన నయవంచనతో తాను చెప్పిందేదీ చేయనని నిరూపించుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. తన విచిత్ర, వికృత మానసికతతో అన్నివర్గాల ప్రజలను పలు విధాలుగా పీడించి అష్ట కష్టాలపాలు చేశాడు. గత రెండు సంచికల్లో ఈ పరపీడన పరాయణత్వానికి సంబంధించిన జగన్ మానసిక మూలాలు, ప్రజల్లో అధికభాగమైన పేదలు, దళితులు మరియు గిరిజనులు ఏ విధంగా పీడింపబడుతున్నారో పరిశీలించాం.

నేడు ఇతర వర్గాల ప్రజలు జగన్ కంటక పాలనలో వంచనతో కూడిన పీడనకు గురౌతున్న వైనాన్ని చూద్దాం.

## యువత

ఏ దేశ భవితకైనా యువతే అత్యంత కీలకం. నాణ్యమైన చదువు, ఇతర నిపుణతలతోపాటు వాటి వినియోగానికి చక్కటి అవకాశాలు ఎక్కడ ఎక్కువగా ఉంటాయో ఆ దేశం ప్రగతిపథంలో ముందంజలో ఉంటుంది. అత్యధిక యువ జనాభాతో ప్రపంచంలోనే సగటు వయసు పరంగా అతి పిన్న దేశంగా పేరొందిన భారత్‌కు 'పాపులేషన్ డివిడెండ్'ను సద్వినియోగం చేసుకోగలిగితే పలు ప్రయోజనాలు కలుగుతాయి.

అట్టి యువతను ఎటువంటి దూరదృష్టిలేని జగన్‌రెడ్డి ప్రభుత్వం పలు నిర్వాకాల ద్వారా నిర్వీర్యం చేసి నిరాశ, నిస్పృహల్లోకి నెట్టేసింది. చదువుకునే స్థాయి నుంచి తగిన నైపుణ్యాలను సంపాదించుకుని తగిన ఉద్యోగాలు పొందేవరకు మన యువత పలు ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

తన పాదయాత్రలో పేద పిల్లల చదువుల ఖర్చు ఎంతైనా తాను అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమే భరిస్తుందని నమ్మబలికి ముఖ్యమంత్రి అయ్యాక జగన్‌రెడ్డి పేద విద్యార్థులకు మోసం చేశాడు. ఫీజు రీయింబర్స్ మెంట్ చేయడానికి ఎక్కువ కాలేజీల్లో సంవత్సరానికి రూ.30 వేలు పరిమితిగా నిర్ణయించి కాలేజీల్లో విద్య, మౌలిక వసతుల ప్రమాణాలు పడిపోయేలా చేశాడు. అత్యంత ముఖ్యమైన కాలేజీ స్థాయి చదువుల్లో బలమైన పునాదులు లేకుండాచేసి యువత భవితతో జగన్‌రెడ్డి చెలగాటమాడాడు. ఉద్యోగ అవకాశాలు అంతంతమాత్రంగా ఉన్న తరుణంలో తన వంచనతో యువతను నిరుద్యోగులుగా మారుస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడు ముఖ్యమంత్రి. ఇది యువతను పచ్చిగా పీడించడమే.

కష్టపడి చదివితే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఏదో ఒక మంచి ఉద్యోగం దొరుకుతుందన్న ఆశతో యువత కష్టాలను అధిగమించి పట్టాలు పొందుతారు. అయితే... ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన విధ్వంసక మానసికతతో యువత ఆశలపై నీళ్లు చల్లాడు. కమీషన్ల కక్కుర్తి, వివక్షపూరిత మానసికతతో రాష్ట్రంలో పరిశ్రమలు,పెట్టుబడుల రంగాల్ని పూర్తిగా నాశనం చేసి యువతను నిరుద్యోగులుగా మిగిలిపోయేలా విధ్వంస రచనచేశాడు. దీనికి యువతతో పాటు నవ్యాంధ్ర తగిన మూల్యం చెల్లిస్తోంది.

గత తెలుగుదేశం ప్రభుత్వం కియా కార్ల ఫ్యాక్టరీతోపాటు పలు దేశవిదేశీ పేరొందిన కంపెనీలను నవ్యాంధ్రకు తీసుకొనివస్తే... రివర్స్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దానికి పూర్తి భిన్నంగా వ్యవహరిస్తూ యువత భవితపై కారుచీకట్లు కమ్ముకునేలా చేశాడు. నేటి సాంకేతిక యుగంలో ఉద్యోగాలు కల్పించే స్టార్టప్ కంపెనీల స్థాపనలో భారతదేశం ముందంజలో ఉంటే నవ్యాంధ్ర మాత్రం జగన్ రెడ్డి చలువతో రివర్స్ గేర్ లో నడుస్తోంది.

ఈవిధంగా యువతను నిరంతర వేదనకు,పీడన కు గురిచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిది.



## మహిళలు

ప్రజలకు ధన, మాన, ప్రాణ రక్షణ కల్పించలేని స్వాతంత్ర్యం నిరర్థకమని మహాత్మాగాంధీ ఆనాడే వ్యాఖ్యానించారు. నేడు మన రాష్ట్రంలో.. మహిళలు స్వేచ్ఛగా బయట తిరగలేని దుస్థితి. ఎప్పుడు, ఎవడు, ఎటువైపు నుంచి కాటు వేస్తాడోనన్న నిరంతర భయంతో మన రాష్ట్రంలో మహిళలు కంపించిపోతున్నారు. గత నాలుగేళ్ల జగన్‌పాలనలో మహిళలపై 52వేల దాడులు జరిగాయి. 22వేల మంది మహిళలు మాయమయ్యారు. యాసిడ్ దాడులు, బలాత్కారాలు నిత్యకృత్యం. సుమారు 50 గ్యాంగ్ రేపులు జరిగాయి. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కు సమీపంలోనే మహిళపై అత్యాచారం జరిగితే అతీ గతీ లేదు. అయినా జగన్‌రెడ్డి నిద్ర వీడటంలేదు. ఎందుకీ దుస్థితి నవ్యాంధ్రలోని మహిళలకు?

రాజధాని అమరావతి ఉద్యమంలో పాల్గొన్న మహిళలపై పోలీసుల దాష్టీకాలు ప్రజలను ఆగ్రహానికి గురిచేశాయి.ఆందోళన చేస్తున్న మహిళల గుండెలపై, పొత్తి కడుపులపై పోలీసుల బూట్లు కరాళ నృత్యంచేశాయి. అయినా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనీస సానుభూతి చూపలేదు.. వాటిని ఆపలేదు. మహిళల పట్ల ఎందుకీ కక్ష.. దయారాహిత్యం?

నిరంతరం నా అక్కలు, నా చెల్లెళ్లు అంటూ మొసలి కన్నీరు కార్చే జగన్‌రెడ్డి... గ్యాస్ సిలెండర్ ధరలు చుక్కలు తాకి పాత పొయ్యిలపై వంటలు చేస్తూ మహిళల కంట నీళ్లు కారుతుంటే జగన్ రెడ్డికి వారిని తగు విధంగా ఆదుకోవాలనే కనీస స్పృహ కూడా లేదు.

పాదయాత్రలో తానిచ్చిన మాటలు తప్పి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మహిళలకు బహిరంగంగా వెన్నుపోటు పొడిచాడు. 18-59 సంవత్సరాల వయసున్న మహిళలందరికీ నెలకు రూ.3 వేలు చొప్పున పింఛను ఇస్తానని నమ్మబలికి నేడు తూతూ మంత్రంగా సాయమందిస్తున్నాడు. స్కూళ్ల నిర్వహణకని, మరుగుదొడ్లకని 'అమ్మ ఒడి'లో నుంచి కర్కశంగా ప్రతి సంవత్సరం రూ.2 వేలు దోచుకుంటున్నాడు. మద్యనిషేదం చేస్తానని హామీ ఇచ్చి ఇందుకు పూర్తి రివర్స్‌గా వ్యవహరిస్తూ.. నాణ్యత లేని మద్యాన్ని ఏరులై పారిస్తూ నానా కష్టాలు పడి కుటుంబాలను నడిపే పేద మహిళలను అనంత పీడనకు గురిచేస్తున్నాడు మాయమాటల జగన్‌రెడ్డి.

## రైతులు

మన రాష్ట్రంలో రైతులు పడుతున్న వేదన, గురౌతున్న పీడన చెప్పనలవికానిది. అడుగడుగునా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వంచనకు గురౌతూ రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతోంది. ఆయన పాలనలో ఇప్పటివరకు 3వేలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకోవటం రైతుల దీన స్థితికి అద్దం పడుతోంది.

ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.13,500 పెట్టుబడి సాయం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పి రాష్ట్ర ప్రభుత్వం వంతుగా కేవలం రూ.7,500 మాత్రమే ఇస్తున్నాడు కపట ముఖ్యమంత్రి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం అమలు చేసిన పలు పథకాలను కక్షతో రద్దు చేసి కర్షకుల పట్ల తన నిజమైన వైఖరిని వెల్లడించుకున్నాడు జగన్‌రెడ్డి.

కల్తీ విత్తనాల సరఫరా, సకాలంలో ఎరువులు, పురుగుమందులు దొరక్కపోవడం, సకాలంలో కనీస మద్దతు ధరలను ప్రకటించకపోవటం, పండిన పంటలను తగు మేరకు సేకరించకపోవటం, ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు నష్టపోయినప్పుడు నష్ట పరిహారం చెల్లించకపోవడం, పంటల బీమా పథకంలో అవకతవకలు, ఇచ్చిన మాటను తప్పి శీతలీకరణ కేంద్రాలు, గిడ్డంగులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయకపోవటం వంటి పలు రకాల జగన్ వైఫల్యాలతో రైతాంగం నిరంతర పీడనకు, వేదనకు గురౌతోంది.

## వ్యాపారస్థులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు

రాష్ట్రం ఆర్థిక ప్రగతి పథంలో దూసుకుపోతూ, తత్ఫలితంగా పేదలకు, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభించాలంటే వ్యాపారాలు చేసుకోవడానికి, పరిశ్రమలను నడపడానికి, కొత్త పెట్టుబడులు రావటానికి అనుకూలమైన వాతావరణం ఉండాలి. నవ్యాంధ్రలో దీనికి పూర్తిగా భిన్నమైన పరిస్థితి. వివిధ స్థాయిల్లో అధికార వైసీపీ పార్టీ నేతల కమీషన్ల కక్కుర్తికి, కక్షపూరిత వైఖరికి వీరంతా బలౌతున్నారు.

ఎంతో పేరుగాంచిన అమరరాజ వంటి కంపెనీ నవ్యాంధ్రను వీడి పక్క రాష్ట్రం తెలంగాణలో ఫ్యాక్టరీ పెట్టుకోవటం... తద్వారా రూ.9వేల కోట్ల అమూల్యమైన పెట్టుబడులను మనం కోల్పోవటం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కక్షపూరిత ప్రగతి వ్యతిరేక ధోరణికి సాక్ష్యాత్కారం. దీంతోపాటు తన హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి నవ్యాంధ్రకు తీసుకొచ్చిన పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ, జాతీయ కంపెనీలు జగన్ రెడ్డి దెబ్బకు పారిపోయాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించటంలో గతంలో ముందంజలో ఉన్న మన రాష్ట్రం నేడు పూర్తిగా వెనుకబడిపోవటం జగన్ రెడ్డి పుణ్యం.. నవ్యాంధ్ర దౌర్భాగ్యం. ఈ విధ్వంసక వైఖరి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను పలు విధాలుగా పీడనకు గురిచేస్తుంది.

ఈ విధంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలన అంతాకూడా నిరంతర సర్వజన పీడనగా కొనసాగుతోంది. ఈ పీడనను తట్టుకోలేని అన్ని వర్గాల ప్రజలు... దీనికి అంతం పలికే అవకాశం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు.

# ఈ నెల 17 నుంచి సీమలో తెలుగుయువత పర్యటన

✱ రాయలసీమ డిక్లరేషన్‌లోని అంశాలను ప్రస్తావిస్తూ యాత్ర ✱ ఆయా జిల్లాల్లో పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేసిన టీడీపీ నేతలు





అమరావతి / రాయలసీమ (చైతన్యరథం): రాయలసీమలో 118 రోజులుగా 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,516 కి.మీ. మేర పాదయాత్ర చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్... సీమ ప్రజల కష్టాలను దగ్గరుండి చూశారు. అధికారంలోకి వచ్చాక మిషన్ రాయలసీమ ద్వారా వాటన్నింటినీ రూపుమాపుతామని కడప వేదికగా లోకేష్ ప్రత్యేకంగా రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతానికి ఒక ప్రణాళిక ప్రకారం ఏం చేస్తామో చెప్తూ రాయలసీమ డిక్లరేషన్‌పై ప్రత్యేకంగా ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధికారంలోకి వస్తే రాయలసీ అభివృద్ధికి చేపట్టబోయే అంశాలను వివరిస్తూ ఈనెల 17 నుంచి తెలుగుయువత ఆధ్వర్యంలో రాయలసీమ వ్యాప్తంగా పర్యటన చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరప్రతాలను ఆయా నియోజకవర్గాల్లో పలువురు టీడీపీ నేతలు విడుదల చేశారు. హిందపూరంలో శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు మిషన్ రాయలసీమ కరప్రతాలను తెలుగుయువత నేతలు ఆవిష్కరించారు. ఉమ్మడి కడప జిల్లాలో కమలాపురంలో టీడీపీ నేత పుత్తా నరసింహారెడ్డి రాయలసీమ డిక్లరేషన్ కరప్రతాలు విడుదల చేశారు. శ్రీకాళహస్తిలో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ తదితరులు కరపత్రాలు విడుదల చేశారు. రాజంపేట పార్లమెంట్, రాయచోటి టీడీపీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు యువత కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ ప్రణాళిక కరపత్రాన్ని ఆవిష్కరించారు. కుప్పంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పి.యస్. మునిరత్నం ఆధ్వర్యంలో డిక్లరేషన్ పత్రాన్ని విడుదల చేశారు. మదనపల్లి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ్ ఆధ్వర్యంలో మదనపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దొమ్మలపాటి యస్విత్ రాజ్, చాణిక్య తేజ్‌తో కలసి పోస్టర్లు ఆవిష్కరించారు. మిషన్ రాయలసీమ పోస్టర్లను రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ఆధ్వర్యంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి చేతుల మీదుగా శనివారం విడుదల చేశారు. ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు పోస్టర్ ఆవిష్కరించారు. రాజంపేట పట్టణంలో టీడీపీ నియోజకవర్గ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్సీ, బత్యాల చంగల్‌రాయుడు అధ్వర్యంలో తెలుగుయువత నేతలు మిషన్ రాయలసీమ కరపత్రాలను విడుదల చేశారు. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కరప్రతాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. కడపలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస్‌రెడ్డి పోస్టర్ విడుదల చేశారు. ధర్మవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలు మేరకు తెలుగుయువత ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ పోస్టర్ ఆవిష్కరించారు. పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక తెలుగుయువత నేతలు పోస్టర్ ఆవిష్కరించారు. కర్నూలు జిల్లా ఆదోనిలో టీడీపీ నేతలు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరిలో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గాలి భానుప్రకాష్ నేతృత్వంలో టీడీపీ శ్రేణులు పోస్టర్ విడుదల చేశారు.





# ప్రజల ఆంతరంగిక సమాచారానికి ముప్పు వాటిల్లింది





శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రం చంద్రబాబు నాయకత్వాన్ని దూరం చేసుకుని చాలా పెద్ద తప్పు చేసిందని... ఇది ప్రజల స్వయంకృతాపరాధం అని ఎపి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. భవిష్యత్‌కు గ్యారంటీ బస్సు యాత్రలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో టీడీపీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. ఈ బస్సు యాత్రలో టీడీపీ నేతలు కళా వెంకట్రావు, కింజరాపు రామ్మోహన్ నాయుడు, కూన రవికుమార్, కళమట వెంకటరమణ బెందాళం అశోక్, గౌతు శిరీష, బగ్గు రమణమూర్తి, గుండ లక్ష్మీదేవి తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బస్సు యాత్రలో భాగంగా పాతపట్నంలో పర్యటిస్తూ.. పలు సభల్లో పాల్గొంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మాట్లాడిన కింజరాపు అచ్చెన్నాయుడు.. అధికార పక్ష వైఖరిపై కీలక వాఖ్యలు చేశారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రజల అంతరంగిక సమాచారానికి ముప్పు వాటిల్లిందని ఆరోపించారు. మరోమారు అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్నే జగన్ మాయం చేస్తారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించి ముఖ్యమంత్రిని చెయ్యడం చారిత్రాత్మక అవసరమన్నారు.

చైతన్యరథం

# వైసీపీ నేతల అండతో దారుణాలకు పాల్పడుతున్న వాలంటీర్లనే తప్పుపడుతున్నాం

- హద్దులు మీరి ప్రవర్తించే వారిపై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోరు?
- టీడీపీ ప్రభుత్వం వచ్చాక వాలంటీర్, సచివాలయ వ్యవస్థను రద్దుచేయదు
- దాన్ని గాడిలో పెట్టి, ప్రజలకు జవాబుదారీగా మారుస్తుంది
- వాలంటీర్లు సేకరించిన ప్రజల సమాచారం ప్రైవేట్ ఏజెన్సీలకు చేరడంపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు
- వాలంటీర్లు ప్రజాసేవకులు అంటూ వారితో గొడ్డుచాకిరీ చేయించుకుంటున్నారు
- వారి సమస్యలు, ఇబ్బందులు జగన్ ఎందుకు పట్టించుకోరు?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు



అమరావతి (చైతన్యరథం): వాలంటీర్ వ్యవస్థ పనితీరు, దాని లోటుపాట్ల గురించి మాట్లాడే వారిపై జగన్మోహన్ రెడ్డి, ఆయన సాక్షి మీడియా విషప్రచారానికి తెరలేపిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఏ వ్యవస్థకు ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేసేలా వ్యవస్థలు సక్రమంగా చట్టబద్ధంగా పనిచేయాలన్నదే తమ పార్టీ అభిమతమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వాలంటీర్లుగా పనిచేస్తున్న వారిలో దళితులు, బడుగు, బలహీనవర్గాల యువతీ యువకులే ఎక్కువగా ఉన్నారన్నారు. వారిని తన స్వార్థానికి వినియోగిస్తున్న జగన్‌రెడ్డి, వారు సేకరించిన సమాచారాన్ని తన కుయుక్తులు, కుట్రలకు వాడుకుంటున్నారు. కొంతమంది వాలంటీర్లను జగన్, ఆయన ప్రభుత్వం బానిసలుగా మార్చుకొని, మొత్తం వ్యవస్థనే భ్రష్టుపట్టించే పనిలో నిమగ్నమ య్యారు. దాన్నే మేం తప్పుపడుతున్నాం. వాలంటీర్ వ్యవస్థను రద్దుచేస్తా మని మేము, మా పార్టీ ఎక్కడా చెప్పలేదు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను కొనసాగిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కూడా యువగళం పాదయాత్ర ప్రారంభంలోనే చెప్పారని ఆనందబాబు తెలిపారు.

## వాలంటీర్ వ్యవస్థ దుర్వినియోగాన్నే తప్పుపడుతున్నాం

జగన్ అవినీతి, అక్రమార్జన కేసుల్లో ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డి వాలంటీర్లలో 95శాతం మంది వైసీపీ కార్యకర్తలేనని 2021, ఆగస్ట్ 26న ఒక సభలో బహిరంగంగానే చెప్పారని ఆనందబాబు గుర్తు చేశారు. వాలంటీర్లు అందరూ మనవాళ్లే.. మనమే వారిని నియమించామని.. మనం చెప్పిందే చేయాలని 2022, జూలై 22న మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు. వాలంటీర్ల వ్యవస్థను మేమే తీసుకొచ్చాము.. మేం చెప్పిందే వారు చేయాలంటున్నది వైసీపీ వాళ్లు.. ఎమ్మెల్యేలు మంత్రులే. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేయడాన్ని, వైసీపీ నేతలు వారి స్వార్థానికి వాడుకోవడాన్నే మేం తప్పుపడుతున్నాం. వాలంటీర్లతో వైసీపీ సభలకు జనాల్ని తరలించడం.. సభలకు రాకపోతే పథకాలు నిలిపివేస్తామని వాలంటీర్లు బెదిరింపులకు దిగడం వంటి పనులు ఎంతమాత్రం సరైనవి కాదన్నదే తమ పార్టీ అభిప్రాయమని ఆనందబాబు చెప్పారు.

## కొందరు వాలంటీర్లు అసాంఘిక శక్తులుగా మారారంటే కారణం వైసీపీ నేతలే

రాష్ట్ర వ్యాప్తంగా కొందరు వాలంటీర్లు అసాంఘిక శక్తులుగా మారిపోయి, ప్రజల్ని భయపెట్టి తాము ఏది అనుకుంటే అది జరగాలంటున్నారని ఆనందబాబు అన్నారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యేలు, కిందిస్థాయి నేతల అండతో కొందరు వాలంటీర్లు చెలరేగిపోతున్నారు. మహిళల్ని వేధించడం, ఇళ్లలోకి చొరబడి వారిని హింసించడం, సామాజిక పింఛన్లు ఇవ్వకుండా, తమ అవసరాలకు వాడుకోవడం, రైతులకు తెలియకుండా వారి భూముల్ని ఇతరుల పేర్లతో మార్పించేయడం.. వాటిపై రుణాలు తీసుకోవడం లాంటి ఘటనలు అనేకం ప్రసార మాధ్యమాల్లో చూశాం. అనేక పత్రికలు, టీవీల్లో నిత్యం ఏదో ఒకచోట ఫలానా వాలంటీర్ ఫలానా ఘనకార్యం చేశాడని చూస్తూనే ఉన్నాం. ఇలాంటి చర్యలకు పాల్పడే వారివల్ల మొత్తం వాలంటీర్ వ్యవస్థే తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు.

## వాలంటీర్లు సేకరించిన ప్రజల సమాచారం ప్రైవేట్ ఏజెన్సీలకు వెళ్లడంపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు?

వాలంటీర్ వ్యవస్థ సమాచారం పేరుతో సేకరించిన వివరాల్ని, ముఖ్యంగా ప్రజల గోప్యతను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించిందనే నిజాలు బయటకు వస్తున్నాయని, దీనిపై ముఖ్యమంత్రి ఏం చెబుతారని ఆనందబాబు ప్రశ్నించారు. భార్యాభర్తలు, తల్లీబిడ్డలు, అన్నదమ్ముల మధ్య ఉండే వ్యక్తిగత వివరాల్ని సేకరించాల్సిన అవసరం వాలంటీర్లకు ఏమొచ్చింది? అలాంటి వివరాల్ని బయటపెట్టి, ప్రజల్ని బెదిరించడం ఎంతవరకు సబబు? అలానే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు పెట్టే వేధింపులు తట్టుకోలేక చాలా మంది వాలంటీర్లు ఆత్మహత్యాయత్నం చేశారు. వాలంటీర్లతో గొడ్డుచాకిరీ చేయించుకుంటూ, తిరిగి వారినే అధికార పార్టీ నేతలు ఇష్టానుసారం దూషిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ తన కార్యక్రమానికి హాజరు కాలేదన్న అక్కసుతో ఒకేసారి 16మంది వాలంటీర్లను తొలగించారు. చిత్తూరు నగరంలోని 11వ డివిజన్లో శరవణన్ అనే వార్డు వాలంటీర్ వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక లేఖ రాసి మరీ ఆత్మహత్యా యత్నం చేశాడు. ఇలాంటి ఘటనలు అనేకము న్నాయి. వాలంటీర్లు సేవకులు.. వారిసేవలు మాకు అవసరమని చెప్పే ముఖ్యమంత్రి ఏనాడూ వారి గురించి ఆలోచించింది లేదు.

## నిబంధనలకు వ్యతిరేకంగా వాలంటీర్లు చేసే పనులకు ముఖ్యమంత్రిదే బాధ్యత

వాలంటీర్లను నియమించింది ప్రజాసేవకు అని ముఖ్యమంత్రే చెబుతున్నారు.. మరి వారితో అధికార పార్టీవారు సొంతపనులు చేయించుకోవడం, తామంటే గిట్టని వారిపై కక్షసాధింపులకు పాల్పడటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారి పథకాలు తొలగిస్తామని బెదిరించడం ఎంతవరకు సరైనదని ఆనందబాబు ప్రశ్నించారు. వాటితో ఆగకుండా వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను స్థానికసంస్థల ఎన్నికల్లో వినియోగించుకొంది. వాలంటీర్లను ఇళ్లకు పంపి, అధికార పార్టీ వారికే ఓటేయాలని బెదిరించింది నిజంకాదా? అలానే రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికలకోసం ఇప్పటినుంచే వాలంటీర్లను వాడుకోవడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఓటర్ల జాబితాను వాలంటీర్లతో తనిఖీ చేయించడం, వైసీపీకి పడవనుకున్న ఓట్లను తొలగించడం, ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధం కాదా? ఎన్నికల సంఘాన్ని ఖాతరుచేయకుండా, వాలంటీర్లను అడ్డుపెట్టుకొని టీడీపీ, ఇతరపార్టీల సానుభూతి పరులు, కార్య కర్తల ఓట్లు తీసేయడాన్ని ఏమనాలి? వాలంటీర్లు చేసే పనులు, వాటివల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలకు ముఖ్యమంత్రే బాధ్యత వహించాలి. తప్పుచేసే వాలంటీర్లను, వారిని ప్రోత్సహించే అధికారులు, ప్రభుత్వాన్నే మేము నిలదీస్తున్నాం. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అస్తవ్యస్తమైన వాలంటీర్ వ్యవస్థని సరైన దారిలోపెట్టి, ప్రజలకు జవాబుదారీగా మార్చి, సక్రమంగా జనానికి సేవలు అందించేలా దాన్ని తీర్చిదిద్దుతుందని ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

# వైసీపీ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం



విశాఖ (చైతన్యరథం): వైసీపీ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీరమైందని, నాలుగేళ్ల పాలనలో బ్రాహ్మణలను ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ మండిపడ్డారు. విశాఖలోని మురళీనగర్‌లో బ్రాహ్మణ సంక్షేమం కోసం నాడు టీడీపీ ప్రభుత్వం 22 సెంట్ల స్థలాన్ని కేటాయించిందని, ఆ స్థలంలో భవన నిర్మాణ పనులు మొదలుపెట్టే నాటికి ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతం పిచ్చి మొక్కలతో నిండిపోయి గుర్తుపట్టలేనంత మారిపోయింది. బ్రాహ్మణ జాతి పట్ల జగన్‌కు ఉన్న నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని బుచ్చిరామ్ ప్రసాద్ ధ్వజమెత్తారు. ఈ మేరకు శనివారం టీడీపీ నేత ఏపీ రమణతో కలిసి స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. నాలుగేళ్లలో బ్రాహ్మణ సంక్షేమం కోసం చిన్న భవనాన్ని నిర్మించలేని ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. బ్రాహ్మణుల పట్ల కపట ప్రేమ నటించే ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి మరిచారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్‌కు వైసీపీ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. గతంలో అమలు చేసిన అనేక పథకాలను అటకెక్కించిందన్నారు. మరికొన్ని పథకాలు నిలిపివేయడంతో బ్రాహ్మణులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో వెంటనే భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## జాతీయ ప్రాజెక్టుని గాలి కొదిలేసి

# జాతి ద్రోహానికి పాల్పడుతున్న జగన్‌రెడ్డి

- ప్రాజెక్టుల నిర్మాణం ముసుగులో కాంట్రాక్ట్ సంస్థలకు దోచిపెడుతున్నారు
- ఆ సొమ్ముని వచ్చే ఎన్నికల కోసం నియోజకవర్గాల వారీగా దాచుకుంటున్నారు
- పోలవరం కుడికాలువలో మట్టి అమ్ముకున్న వ్యక్తి ఇరిగేషన్ మంత్రా?
- 50 నెలల్లో రాష్ట్ర ఇరిగేషన్ రంగానికి పెట్టిన ఖర్చు ఎంత
- ఎన్ని ప్రాజెక్టుల్లో ఎంత శాతం పనులు పూర్తిచేశారు
- శ్వేతపత్రం విడుదల చేయగలరా
- రాయలసీమ ప్రాజెక్టుల పేరుతో తీసుకొచ్చిన అప్పుల్లో రూ.706 కోట్లు ఫ్రంట్ లోడింగ్ ఏజెన్సీలకు చెల్లించామని మంత్రి ఒప్పుకున్నారు

**- మాజి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

**అమరావతి (చైతన్యరథం):** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు టీడీపీ ప్రభుత్వం వల్లే ఆలస్యమయ్యాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు బాధ్యతారాహిత్యంతో బుద్ధి లేని ప్రకటనలు చేశారని, వైసీపీ ప్రభుత్వం వచ్చి 50 నెలలు అవుతుంటే, ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ఎంత శాతం పూర్తిచేసి, ఎన్ని ఎకరాలకు అదనంగా నీళ్లిచ్చారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం సహా, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎంతవరకు పూర్తిచేసిందో ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపేరుతో కమీషన్లు దండుకొని, అవినీతికి పాల్పడ్డారు. ఇరిగేషన్ శాఖలో జరిగిన దోపిడీపై విచార ణజరిపితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం. వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి రూ.26 వేలకోట్లు ఖర్చుపెట్టింది అని చెబుతున్నారు. ఆ సొమ్ముతో ఏ ప్రాజెక్టులో ఎంత మేరకు పనులుచేసి, ఎన్ని ప్రాజెక్టుల్ని పూర్తిచేసి, ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో జగన్ బృందం సమాధానం చెప్పాలన్నారు.

### రాంబాబు తక్షణమే మంత్రిపదవికి రాజీనామా చేయాలి

పోలవరం నిర్మాణం కోసం వైసీపీ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఎంత సొమ్ము ఇచ్చింది? దానిలో ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎంత డబ్బు ఖర్చుపెట్టారని దేవినేని ప్రశ్నించారు. పోలవరం మట్టి అమ్ముకున్న వ్యక్తి ఇరిగేషన్ మంత్రా? సిగ్గు, శరముంటే తక్షణమే అంబటి మంత్రి పదవికి రాజీనామా చేయాలి. పోలవరం కుడికాలువలో కొత్తూరుతాడేపల్లి, వెలగలేరు, నున్న ప్రాంతాల్లో మట్టితవ్వేసి అమ్ముకున్నారు. ఇరిగేషన్ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ, వైసీపీ నేతలు దీనిలో సూత్రధారులు, పాత్రధారులు. అడ్డగోలుగా జరుగుతున్న మట్టి తవ్వకాలు, అమ్మకాలపై కొందరు హైకోర్టుకి వెళ్తే, కోర్టు స్టే ఇచ్చినా ఈ మట్టిదొంగలు తమ దోపిడీ ఆపలేదు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా మట్టి తవ్వకాలు ఆపలేదు. కోర్టు ధిక్కారంపై మరలా కోర్టుకు వెళ్లినా ఇప్పటికీ యథేచ్ఛగా మట్టి దోపిడీ జరుగుతూనే ఉందని దేవినేని చెప్పారు.

### చంద్రబాబు చేసిన పనులు కళ్లముందు కనిపిస్తున్నాయి

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్ని చంద్రబాబు 72 శాతం పూర్తిచేశారు. ఇది ఎవరూ కాదనలేని సత్యం, కళ్లముందు కనిపిస్తున్న పచ్చి నిజం. పోలవరం నిర్మాణంలో భాగంగా టీడీపీ ప్రభుత్వంలో జరిగిన కాంక్రీట్ పనులకు రెండు గిన్నిస్ బుక్ అవార్డులు వచ్చాయి. రికార్డు సమయంలో 414 రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్దదైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తిచేశాం. ఇలా మేము చేసిన పనులు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. టీడీపీ ప్రభుత్వం మరలా వచ్చిఉంటే, 2020 జూన్‌కి



పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం మొత్తం పూర్తయ్యేది. టీడీపీ ప్రభుత్వం పోలవరం నిర్మాణానికి ఖర్చుపెట్టిన ప్రతి రూపాయిని కేంద్ర ఆర్థికశాఖ తిరిగిచ్చింది. రాష్ట్రానికి తాగునీరు, సాగునీరు అంది ప్రజల కష్టాలు తీరిపోయేవని దేవినేని అన్నారు.

### పోలవరం నిర్మాణానికి జగన్ సాధించిందేమీ లేదు

మంత్రి రాంబాబుకి పోలవరం నిర్మాణం గురించి తెలియదు.. అక్కడ జరిగిన పను లేంటో అసలు తెలియవు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పోలవరంలో ఎంత పనిచేశారు? సకాలంలో ప్రాజెక్టుని పూర్తిచేయకుండా ఈ సంవత్సరం..వచ్చేసంవత్సరం అని కబుర్లతో కాలయాపనచేశారు. రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి, పనులుచేస్తున్న సంస్థల్ని వెళ్లగొట్టారు. కేంద్రప్రభుత్వం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, మొత్తుకున్నా వినకుండా రివర్స్ టెండరింగ్ అనిచెప్పి, రూ.850కోట్లు తగ్గించానని చెప్పి, 15నెలల పాటు డ్యామ్ సైట్లో పనులు మొదలెట్టకుండా, ప్రాజెక్టుని వరదపాలుచేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై ప్రశ్నిస్తే ఇంతకు ముందున్న మంత్రి బుల్లెట్లు దింపుతామన్నారు.. కనిపించకుండా పోయారు. ఇప్పుడున్న మంత్రి ఏం కట్టారో..ఎవరు కట్టారో తెలియదంటున్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో ఎంత ఖర్చుపెట్టారు? కేంద్రం నుంచి ఎంత సొమ్ము రాబట్టగలిగారు? జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం..రావడం తప్పించి పోలవరం కోసం సాధించిందేమీ లేదు. ఢిల్లీలో ప్రధానిని, ఇతర మంత్రుల్ని కలిసినప్పుడు, వారితో ఏం మాట్లాడారనే వివరాల్ని ఎందుకు మీడియాకు చెప్పకుండా ముఖ్యమంత్రి దాటేస్తున్నారని దేవినేని ప్రశ్నించారు.

### విగ్రహాలు పెడతాను.. సెవెన్ స్టార్ హెూటల్ కడతానని కోతలు

పోలవరం నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం ఇదిగో ఈ పని చేసిందని జగన్‌రెడ్డి ఎందుకు చెప్పుకోలేకపోతున్నారని దేవినేని ప్రశ్నించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ఇతరనేతలు ప్రాజెక్ట్ ప్రాంతానికి వెళ్తుంటే పోలీసుల్ని అడ్డుపెట్టి, ఎందుకు అడ్డుకుంటున్నారు. మీడియాను ప్రాజెక్ట్ పరిశీలనకు ఎందుకు అనుమతించడంలేదు? ప్రాజెక్ట్ పూర్తిచేయకుండా విగ్రహాలు పెడతాను... సెవెన్ స్టార్ హెూటల్ కడతానని కోతలు కోస్తున్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ గేట్లు బిగించలేని జగన్, పోలవరం ప్రాజెక్టులో హెూటళ్లు కడతారా? గండికోట రిజర్వాయర్లో 6, 7 టీఎంసీలుంటే, ఒక్క ఎకరాకు కూడా ఎందుకు నీళ్లివ్వలేదు? 50 నెలల పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ కాలువైనా తవ్వి, ఒక్క ఎకరాకు నీళ్లిచ్చారా అని ప్రశ్నించారు.

### ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో వందలకోట్లు దోపిడీ

రాయలసీమ కరువు నివారణ కింద, ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో తీసుకొచ్చిన అప్పుల్ని కూడా దోచేశారు. రూ. 900 కోట్ల నిధుల దారి మళ్లింపుపై టీడీపీ ఎమ్మెల్యే, పీ.ఏ.సీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రిని నిలదీశారు. 733కోట్లు ఆర్.ఈ.సీ చెల్లించిందని మంత్రి రాంబాబు చెబుతున్నారు. పనులు చేయకుండా ఫ్రంట్ లోడింగ్ పేరుతో 733.05 కోట్లు చెల్లించేశారు. దానిలో రూ.706 కోట్లు ఏజెన్సీలకు చెల్లించామని రాంబాబు చెబుతున్నారు. ఈ విధంగా అడ్డదారిలో మీకు నచ్చిన కాంట్రాక్టర్లకు ఎన్ని వేలకోట్లు దోచిపెట్టారు? రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్.ఆర్.కే మేడా మల్లిఖార్జునరెడ్డి, రఘునాథరెడ్డి, పీ.ఎల్.అర్. మిథున్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎవరు వీళ్లంతా? ఎన్ని వందల కోట్లు మీకు కమీషన్లు ఇచ్చేవారికి దోచిపెట్టారు? రూ.1500 కోట్ల చెల్లింపులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి రూ.800 కోట్లు దోచిపెట్టారు. ఆ సొమ్ముని వచ్చే ఎన్నికల్లో ఖర్చుపెట్టేలా ప్రణాళికలు వేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ. 25 కోట్లు తీసిపెడుతున్నారన్నారు. ఇటీవల హెూటల్ షెరటాన్‌లో ఇద్దరు ఎంపీల సమక్షంలో ఒక ఎమ్మెల్యే తమ్ముడు, ఎంపీని పిడిగుద్దులు గుద్దాడు. ఏమిటీ పిడిగుద్దుల వ్యవహారం..దేనికి ఎంపీలు, ఎమ్మెల్యేలు కొట్టుకుంటున్నారు? డబ్బుల పంపకాల్లో తేడాలొచ్చాయని ఉమా అడిగారు.

### శ్వేతపత్రం విడుదల చేయాలి

26 ప్రాజెక్టుల నిర్మాణానికి 50 నెలల్లో ఎంతఖర్చు పెట్టారు..ఏ ప్రాజెక్ట్ కి ఎంతఖర్చు పెట్టారు.. ఎంతపనులు జరిగాయి.. ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రి రాంబాబుని డిమాండ్ చేస్తున్నాం. దమ్ము, ధైర్యముంటే మంత్రి తాము చెప్పిన అంశాలపై పూర్తివివరాల్ని ప్రజలముందు ఉంచాలి. జూలై నెల ముగుస్తోంది.. గోదావరికి వరద రాబోతోంది..నిర్వాసితుల గురించి ఏమైనా ఆలోచించారా? ఒక్కో నిర్వాసిత కుటుంబానికి 10లక్షలు ఇస్తానన్న జగన్ రెడ్డి..50నెలల్లో ఎన్నికుటుంబాలకు ఎన్నిలక్షలు ఇచ్చారని దేవినేని ప్రశ్నించారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏం బాధ్యత తీసుకుంటుందో రాష్ట్ర జలవనరులశాఖ ఎందుకు కేంద్రానికి చెప్పడం లేదు? పోలవరం పవర్ ప్రాజెక్ట్ కొట్టేయాలన్న దుర్బుద్ధితోనే జగన్ రెడ్డి, జాతీయ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని గాలికి వదిలేసి జాతి ద్రోహానికి పాల్పడ్డారు. 960 మెగావాట్ల జలవిద్యుత్, లక్షలఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్ ని కమీషన్ల కక్కుర్తితో జగన్ నాశనంచేశారు. జగన్ రెడ్డిని వెనకేసుకొస్తూ మంత్రి రాంబాబు మీడియాపై విషం కక్కారు. పోలవరంలో గైడ్ బండ్ ఎందుకు కుంగిందో, డయాఫ్రమ్ వాల్ నిర్మాణం సంగతేమిటో చెప్పకుండా నోటికొచ్చింది మాట్లాడారు. లైడార్ సర్వేపై రాంబాబు ఎందుకు నోరుమెదపలేదు? పోలవరం ప్రాజెక్ట్ నాశనంచేసిన వ్యక్తిగా, రాయలసీమ ద్రోహిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీకాళహస్తి టౌన్ సీఐ అంజూయాదవ్‌పై చర్యలు తీసుకోవాలి

## - డీజీపీకి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ -

**అమరావతి (చైతన్యరథం):** అధికారపార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న శ్రీకాళహస్తి టౌన్ సీఐ అంజూయాదవ్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య శనివారం రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఒక వర్గం పోలీసులు అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్ష నేతలను, కార్యకర్తలను టార్గెట్ చేసి వారిని చిత్రహింసలకు గురిచేస్తూ దోషులను మాత్రం స్వేచ్ఛగా వదిలిపెడు తున్నారు. మరికొంతమంది పోలీసులు ప్రజలపై దాడులు చేస్తూ చట్టఉల్లంఘనలకు పాల్పడుతు న్నారు. ఇటీవల చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో కొట్టే సాయి అనే జనసేన నేతను సీఐ అంజూయాదవ్ నడిరోడ్డుపై చెంపలుపై కొట్టి అవమానించారు. అంతేకాకుండా, జనసేన నేతను కాలర్ పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు లాక్కెళ్లారు. అధికారపార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా అంజూయాదవ్ గతంలో ను దురుసుగా ప్రవర్తించారు. 2022 సెప్టెంబర్ లో ధనలక్ష్మీ అనే మహిళపై సైతం అంజూయాదవ్ తన జులం ప్రదర్శించారు. అప్పుడు అంజూయాదవ్ దాడిలో గాయపడిన ధనలక్ష్మీ హాస్పిటల్ పాలైంది. అంజూయాదవ్ లాంటి పోలీసుల దురుసు ప్రవర్తనతో రాష్ట్రంలో పోలీసుల ప్రతిష్ట రోజురోజుకు



దిగజారుతోంది. ఇటువంటి పోలీసుల ప్రవర్తనతో పౌరులకు రాజ్యాంగంలో ప్రసాధించిన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోంది. అలాంటివారిపై సత్వర చర్యలు మాత్రమే పోలీసుల ప్రతిష్టను కాపాడుతాయని తన లేఖలో వర్ల పేర్కొన్నారు.

# మంగళగిరిలో చేనేత మహిళలకు నూలువడికే రాట్నాల పంపిణీ

**- నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఆధునాతన రాట్నాలు పంపిణీ**

**- చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా మూడవ విడతలో 84 మంది చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాలు పంపిణీ**

**- స్థానిక నాయకులతో కలిసి రాట్నాలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**





**మంగళగిరి (చైతన్యరథం):** చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా నారా లోకేష్ ఆర్థిక సహకారంతో 84 మంది చేనేత మహిళ కార్మికులకు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ రాట్నాలను పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణం, 8వ వార్డు ఆంజనేయ కాలనీలో శనివారం ఉదయం నారా లోకేష్ ఆర్థిక సహకారంతో 84 మంది నిరుపేద చేనేత మహిళ లబ్ధిదారులకు ఆధునాతన నూలు వడికే రాట్నాలను పంచుమర్తి అనురాధ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన 14 మందికి, నవులూరు గ్రామానికి చెందిన 10 మందికి, ఎర్రబాలెం గ్రామానికి చెందిన ఒక్కరికి రాట్నాలు పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణం 5, 6 వార్డులకు చెందిన 5 మందికి, 8,9 వార్డులకు చెందిన 7 మందికి, 10వ వార్డుకు చెందిన ఇద్దరికి, 19వ వార్డుకు చెందిన 5 మందికి, 21వ వార్డుకు చెందిన 10 మందికి, 22వ వార్డుకు చెందిన 10 మందికి, 24 వ వార్డుకు చెందిన 5 మందికి, 26వ వార్డుకు చెందిన 5 మందికి, 27వ వార్డుకు చెందిన 10 మందికి రాట్నాలు పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు జీవనోపాధికి కోసం చేనేతకు చేయూత పేరుతో రాట్నాలు అందచేయడం పట్ల లబ్ధిదారులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'చేనేతకు చేయూత' పేరుతో నిరుపేద చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాల పంపిణీ చేస్తూ వారి భవితకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆధునాతన రాట్నాలను అందించడంతో చేనేత కార్మికులకు శ్రమ సగానికి తగ్గటంతో పాటు రెట్టింపు ఆదాయం పొందే అవకాశం కలుగుతుందన్నారు. విజయవాడ వైసీపీ నాయకుడు అవినాష్ ధర్మవరం చేనేతలపై దాడి చేయడంతో పాటు వారి దగ్గర ఉన్న డబ్బులు, బంగారం దోచుకున్నట్లు తెలిపారు. వైసీపీ పార్టీ అంటే చంచల్ గూడ జైలు పార్టీ అని ఆరోపించారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫోటోలకు పోజులు ఇవ్వడం తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది ఏమి లేదని విమర్శించారు. ఏ రోజు అయిన ఎమ్మెల్యే చేనేత కుటుంబాల ఇళ్లను సందర్శించి వారు కష్టాలను తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో ఆర్కేకు డిపాజిట్లు కూడా రావన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. నేతన్నను పట్టించుకోని ఆర్కేను, జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. 23 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నారా లోకేష్ వయస్సులో నా కంటే చిన్నవాడు అయినప్పటికీ పాదాభివందనాలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా అనురాధ చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా నారా లోకేష్ చేనేతకు చేయూత అనే కార్యక్రమాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో చేనేతల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల మేనిఫేస్టోను రూపొందించినట్లు చెప్పారు. మహిళలకు ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, అన్నదాత పథకం, బీసీలకు రక్షణ చట్టం పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రజలకు వైసీపీ చెప్పే మాయ మాటలు, చేసిన మోసాలను తెలియజేయాలని సూచించారు. 23 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నారా లోకేష్‌ను వచ్చే ఎన్నికలలో భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకిదేవి, తోట పార్థసారథి, గుత్తికొండ ధనుంజయరావు, కాండ్రు శ్రీనివాసరావు, వింజమూరి అశాబాల, గోవాడ దుర్గారావు, కొమ్మా సుకుమార్, మల్లవరపు వెంకట్, మున్నంగి శివశేషగిరిరావు, వంగర పెదలక్ష్మయ్య, పొట్లాబత్తుని లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి న్యాయం ఎప్పుడు

**- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి హంతకులను శిక్షించాలి**

**- 17న టీడీపీ రాష్ట్ర వ్యాప్త నిరసనలు: కొల్లు రవీంద్ర**



**అమరావతి (చైతన్యరథం):** బాపట్ల జిల్లా ఉప్పలవారిపాలెంలో బీసీ బిడ్డ అమర్నాథ్‌గౌడ్‌ను అధికార పార్టీ రౌడీ మూకలు అత్యంత పాశవికంగా పెట్రోల్ పోసి కాల్చి చంపిన ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం కోసం ఈ నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించను న్నారు. బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం తప్పించుకుంటోంది. ఘటన జరిగి నెల రోజులైనా ఇంత వరకు నిందితులకు శిక్ష పడలేదు. ఈ నేపథ్యంలో.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలతో ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయబోతున్నామని పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమర్నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలని, హంతకులకు శిక్ష వేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీసీలను వేధింపులకు గురిచేస్తున్నారు. దాడులు, దౌర్జన్యాలు, హత్యలతో బీసీలు రాష్ట్రంలో బతకాలంటే భయపడే పరిస్థితి సృష్టిస్తున్నారు. అమర్నాథ్ ఘటనలో నిందితులకు రక్షణ కల్పించేలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, నిందితులకు శిక్ష విధించి అమర్నాథ్ కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాము. టీడీపీ బీసీ సెల్ సభ్యులు, బీసీ సాధికార సమితి సభ్యులు, ఇతర బీసీ నేతలు, కార్యకర్తలు ఏకమై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

చైతన్యరథం

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

మహాశక్తితో మహిళలకు మంచి రోజులు - వైసీపీ అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు - ప్రజా చైతన్య యాత్రలో టీడీపీ నేతలు





అమరావతి (చైతన్యరథం):

**టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నేతలు అన్నారు. ప్రజా చైతన్య యాత్ర పేరుతో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బస్సు యాత్రలు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం, నర్సాపురం, మచిలీపట్నం, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు టీడీపీ భరోసా ఇస్తోందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు చేపట్టిన బస్సు యాత్ర వివరాలు ఈ విధంగా ఉన్నాయి.**

**జోన్ 1లో..**

శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలోని పాతపట్నం నియోజకవర్గంలో టీడీపీ ఇంఛార్జి, మాజీ శాసనసభ్యుడు కలమట వెంకటరమణ అధ్వర్యంలో బస్సు యాత్ర జరిగింది. హిరమండలం, కలట గ్రామాల్లో బొంతు సారవకోట, కొత్తూరు కలట ఎత్తిపోతల పథకం. పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అక్కడ నుండి దనుపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. దనుపురంలో పార్లమెంట్ సభ్యుడి నిధులుతో నిర్మించిన బస్సు షెల్టర్ ప్రారంభించారు. అక్కడ నుండి అర్యవటం వరకు 2000 మోటార్ బైక్‌లతో ర్యాలీతో కొరసవాడ చేరుకుని అక్కడ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో రాష్ట్ర పార్టీ అద్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు, పోలిట్‌బ్యూరో సభ్యుదు కిమిడి కళావెంకటరావు, పార్లమెంట్ సభ్యుడు కింజారపు రామోహన్నాయుడు ముఖ్య అతిధులు గా పాల్గొని మాట్లాడుతూ భవిష్యత్తుకు భరోసా యాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ అద్యక్షుడు కూన రవికుమాం, ఎమ్మెల్యే బెందాళం ఆశోక్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గౌత శిరీష, నియోజకవర్గం ఇంచార్జులు గుండ లక్ష్మిదేవి బగ్గు రమణమూర్తి, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు శివ్వల సుర్యం, బోయిన గోవిందరాజులు ,కలమట సాగర్, వజ్జ బాబురావు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి పీరుకట్ల విటల్ రావు, వైస్ ప్రెసిడెంట్ పీఎంజే బాబు , రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శి కోరాడ హరిగోపాల్, తెలుగు యువత నాయకుడు మెండ దాసునాయుడు, టీఎఎస్ఎఫ్ నాయకుడు బలగా ప్రహర్ష , స్థానిక నాయుకులు, ప్రజలు పాల్గొన్నారు .

**జోన్ 2లో..**

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ జోన్-2 టీడీపీ చైతన్య రథయాత్ర శనివారం పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలో నిర్వహించారు. నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం చైతన్య రథయాత్రకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సాగిన యాత్రలో దారిపొడవునా పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అంబేద్కర్, ఎన్టీఆర్, పూలే విగ్రహాలకు పలుచోట్ల పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీబొమ్మ సెంటరులో నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు.

ఈ సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ గెలుపు ఖాయమని, చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "సైకో పోవాలి... సైకిల్ రావాలి... చంద్రబాబు సీఎం కావాలి.." అని రాష్ట్రంలో ఎక్కడకు వెళ్ళినా ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైసీపీ వెన్నులో దడ పుడుతోందన్నారు. ఈ మినీ మేనిఫెస్టో ట్రైలర్ మాత్రమే... అసలు సినిమా ముందుందని ప్రకటించారు. సంపద సృష్టించి సంక్షేమం అందిస్తామని చెప్పారు. ఏపీ అంటే ఎ ఫర్ అమరావతి, పీ ఫర్ పోలవరం అని ఆయన గుర్తు చేశారు. ఈ రెండూ పూర్తయితే ఆంధ్రప్రదేశ్ భవిత బంగారమవుతుందని చెప్పారు. అమరావతిని నాశనం చేసిన జగన్ మూడు రాజధానులంటూ ఊరేగి మూడు ఇటుకలు కూడా ఎక్కడా పెట్టలేదని అన్నారు. బలమైన రాజధాని ఉంటే ఆ రాష్ట్ర ఆర్థిక పురోగతి జరుగుతుందని చెప్పారు. పోలవరం పూర్తయితే వృథాగా పోతున్న మూడు వేల టిఎంసిల గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్రకు, అటు రాయలసీమకు తరలిస్తే పంటల ద్వారా లక్షల కోట్ల రూపాయల సంపద సృష్టించవచ్చునని వివరించారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు పోలవరం ప్రమాదంలో పడిందని, దీని వల్ల భారీ వరదలు వస్తే 196 టిఎంసిల నీరు ఉభయగోదావరి జిల్లాల డెల్టా ప్రాంతాన్ని ముంచెత్తే ప్రమాదముందని నిమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకంతో మహిళలకు మంచి రోజులొస్తాయన్నారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుదు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై చంద్రబాబు ఒక పక్క లోకేష్ మరో ప్రక్క రాజీ లేని పోరాటం చేస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా, చంద్రబాబు ఇంటి గేట్లకు తాళ్ళు కట్టి ఆపాలని చూసినా ఆయన వెనక్కు తగ్గలేదని చెప్పారు. కౌరవ సభలా మారిన శాసనసభను గౌరవసభగా చేసాకే తిరిగి ముఖ్యమంత్రిగానే సభలోకి వస్తామని చంద్రబాబు శపథం చేశారని, ఆ శపథాన్ని నెరవేర్చాలంటే

17లో..



**నేటి (16-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు**

**జోన్-1:** శ్రీకాకుళం పార్లమెంట్‌లోని పలాస నియోజకవర్గం పలాస టీడీపీ కార్యాలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2:** నరసాపురం పార్లమెంట్‌లోని ఆచంట నియోజకవర్గం అచంట సంస్కృతి మార్కెట్ సంఘం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3:** మచీలీపట్నం పార్లమెంట్‌లోని పామర్రు నియోజకవర్గం తాళ్లపాలెం గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4:** తిరుపతి పార్లమెంట్‌లోని సత్యవేడు నియోజకవర్గం సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5:** కడప పార్లమెంట్‌లోని జమ్మలమడుగు నియోజకవర్గంలో మైలవరం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

చైతన్యరథం

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

16వ పేజి తరువాయి...

మనమంతా సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జగన్మోహన రెడ్డిది మోసకారి సంక్షేమం అన్నారు. ఆయన బటన్ నొక్కినా డబ్బులు మన ఖాతాల్లోకి రావడం లేదన్నారు. మొన్న ఎన్టీఆర్... నిన్న చంద్రబాబు.. నేడు లోకేష్... ఇలా టీడీపికి ఎప్పుడూ బలమైన నాయకత్వం ఉందన్నారు. టీడీపీ నాయకత్వ ప్రోత్సాహంతో తాను ఉపముఖ్యమంత్రిగా, షరీఫ్ శాసనమండలి ఛైర్మన్ గా ఎదిగామన్నారు. కష్టించి పని చేసే వారికి టీడీపీలో ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ఈ రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని ఆయన చెప్పారు. జగన్ రెడ్డి బీసీ ద్రోహి అని మండిపడ్డారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ బస్సుయాత్రతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ బస్సుయాత్రలో మనం చర్చించుకుంటున్న మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ కరపత్రాల ద్వారా తీసుకు వెళ్ళి ప్రజలందరినీ చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. అప్పుడే ఈ జగన్మోహనరెడ్డి దుర్మార్గపు పాలనను అంతం చేయగలుగుతామని అన్నారు.

శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ నర్సాపురం నియోజకవర్గంలో రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత టీడీపీదే అని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని విమర్శించారు. ఈ నియోజకవర్గంలో బీసీలు ముఖ్యంగా శెట్టిబలిజలు, మత్స్యకారులు టీడీపీకి అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. మత్స్యకార నేత బొమ్మిడి నారాయణరావుకు, తనకు ఎమ్మెల్సీలుగా టీడీపీ అవకాశం ఇచ్చిందన్నారు. ఇప్పుడు పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహననాయుడు టీడీపీ పటిష్టత కోసం ఎంతో శ్రమిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ గెలుపు చారిత్రక అవసరమని షరీఫ్ చెప్పారు.

ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి టీడీపీ పెద్దపీట వేస్తోందని చెప్పారు. ఆడబడుచులకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థలలో ఎన్టీఆర్ రిజర్వేషన్లు ఇస్తే, చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేశారని చెప్పారు. ఇప్పుడు మహిళలకు మరింత సంక్షేమం అందించేందుకు టీడీపీ మినీ మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రకటించిన మహాశక్తితో మహిళలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. మన రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారంటీ ఇస్తున్నారని, టీడీపీని గెలిపించుకుని రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ వైసీపీ పాలనలో



అధ్వాన్నంగా తయారైన రాష్ట్రాన్ని తిరిగి బాగు చేసుకోవాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి ఎస్సీలకు టీడీపీ హయాంలో అమలు చేసిన 27 పథకాలను రద్దు చేశారని మండిపడ్డారు. మినీ మేనిఫెస్టోలోని హామీల గురించి ఆమె వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన నర్సాపురం టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి అడుగంటిపోయిందని అన్నారు. నర్సాపురం నియోజకవర్గంలో రూ.300 కోట్లతో సీఎం జగన్మోహనరెడ్డి శంకుస్థాపనలు చేసినప్పటికీ ఒక్క పని కూడా కార్యరూపం దాల్చలేదని విమర్శించారు.

ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, తాడేపల్లిగూడెం టీడీపీ ఇంఛార్జి వలవల బాబ్జీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, రాష్ట్ర కార్యదర్శులు గుత్తుల సాయి శ్రీనివాస్, కోళ్ళ నాగేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ ముత్యాల రత్నం, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు గౌరునాయుడు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బర్రే ప్రసాద్, పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్, నర్సాపురం మున్సిపల్ కౌన్సిలర్ పాలూరి బాబ్జీ, లక్ష్మణేశ్వరం ఎంపిటిసి సేలం హరికృష్ణ, మల్లవరం సర్పంచ్ నరసింహారావు, అగ్నికుల క్షత్రియ సాధికార రాష్ట్ర కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ (రవి), నర్సాపురం మండల టిడిపి అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, మొగల్తూరు మండల టిడిపి అధ్యక్షులు గుబ్బల నాగరాజు, నర్సాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, టిడిపి నాయకులు జోగి పండు, పెంద్ర శ్రీనివాస్, బర్రె మురళి, అందే రామకృష్ణ, భూపతి బాబ్జి, బసవన ఏడుకొండలు, బొల్లా చంటి, తెలుగు మహిళ అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మ, మాజీ కౌన్సిలర్ శశిదేవి తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 3 లో..**

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ జోన్-3 టీడీపీ చైతన్య రథయాత్ర శనివారం కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని అవనిగడ్డ నియోజకవర్గంలో నిర్వహించారు. నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఉప సభపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షుడి సారథ్యంలో ఉదయం చల్లపల్లి మండలం శ్రీకాకుళం గ్రామంలో ఆంధ్ర మహా విష్ణువు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి అక్రమంగా నిల్వచేసిన ఇసుక రీచ్ ల వద్ద సెల్ఫీ తీసుకొన్నారు. అనంతరం చల్లపల్లి మండలంలో పర్యటించుకొంటూ ఘంటసాల మండలంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మంజూరై రెండంతస్తుల వరకు నిర్మాణం జరిగిన బుద్ధ విహార ప్రాజెక్ట్ వద్ద సెల్ఫీ తీసుకొని, అనంతరం మండలంలో పర్యాటస్తూ చల్లపల్లి మండలంలో చెత్త నుండి సంపద సేకరణ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం మండలంలో పర్యటిస్తూ మోపిదేవి మండలంలో పార్టీ కార్యాలయంలో భోజనాల అనంతరం సాయంత్రం అవనిగడ్డ మండలంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జగ్గయ్య పేట నియోజకవర్గం ఇంచార్జి శ్రీరామ్ తాతయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమా, పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసన సభ్యుడు బోడె ప్రసాద్, గుడివాడ నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, మాజీ జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వర రావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షుడు యాసన్ చిట్టిబాబు, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షుడు నడకుదుటి జనార్దన్ రావు , నాగాయలంక మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు,

18లో..





చైతన్యరథం

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

17వ పేజి తరువాయి..

కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు , ఘంటసాల మండల పార్టీ అధ్యక్షుడు చౌదరి బాబు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరావు, ఎంపీపీ రావి దుర్గా వాణి, చలపల్లె పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ చిన్న, ఘంటసాల మండలం ప్రధాన కార్యదర్శి పరిషత్ చలపతి, రాష్ట్ర రైతు కమిటీ కార్యదర్శి గొర్రెపాటి వెంకట రామకృష్ణ, కృష్ణాజిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు మాచవరపు అదినారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాడు తలశిల స్వర్ణలత, రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి గిరిశం బాలకోటయ్య, జిల్లా కార్యదర్శి ఐనంపూడి ప్రకాష్ గారు, రాష్ట్ర టీఎస్టీయుసీ కార్యదర్శి రావి చిట్టిబాబు, చంద్రా వెంకటేశ్వరరావు, మాజీ డీసీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్ గారు, నియోజవర్గ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కార్యదర్శి పులిమెట్ల ఏసుబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి రావి రత్నగిరి , రాష్ట్రరైతు కమిటీ కార్యదర్శి కొలగోరు రాజేంద్ర, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి లైలా, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మెకావత్ గోపి , నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మొద్దు కాంతారావు , నియోజవర్గ వాణిజ్యభాగం అధ్యక్షుడు కన్నయ్య, నియోజవర్గ రైతు కమిటీ అధ్యక్షుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ కార్యదర్శి మండలి ఉదయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మండవ బాలవర్ధన్, మొర్ల శివ, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు బండి కనకదుర్గ, రాష్ట్ర అంగన్వాడీ అధ్యక్షురాలు సుందర లక్ష్మి, చల్లపల్లి ఎంపీపీ కోట వెంకట రాధిక, బండి వీర రాఘవయ్య, శ్రీకాకుళం సర్పంచ్ ఐ ప్రకాష్, పరిసే పోతురాజు, కోడూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రసాద్, గుంటూరు బాపనయ్య, తదితరులు పాల్గొన్నారు.

జోన్ 4లో..



## శ్రీకాళహస్తిలో ఉద్రిక్తత

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చైతన్యరథ బస్సు యాత్ర ఉద్రిక్తతల మధ్య జరిగింది. రేణిగుంటలో అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించారు. ఆక్రమిత భూముల పరిశీలనకు పోకూడదని నోటీసులు ఇచ్చారు. అయినా టీడీపీ నేతలు ఆక్రమిత భూముల పరిశీలనకు బయలుదేరటంతో పోలీసులు అడ్డుకున్నారు. వైసీపీ, టీడీపీ కార్యకర్తల పోటాపోటీ నినాదలతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైసీపీ నాయకులకు కొమ్ముకాసిన పోలీసులు టీడీపీ నాయకులను నిలువరించారు. భారీ పోలీస్ భద్రత నడుమ బస్సు యాత్ర జరిగింది.

తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చైతన్య రథ బస్సు యాత్ర జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నాయకులు పర్యటించి శ్రీకాళహస్తిలో టీడీపీ హయాం లో జరిగిన అభివృద్ధిని సెల్ఫీలు తీసుకుంటూ , తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో రేణిగుంట నుండి తొట్టంబేడు వరకు యాత్ర సాగింది. పలు ప్రాంతాల్లో వైసీపీ నాయకులు ఆక్రమించిన ప్రభుత్వ భూములను పరిశీలించారు. గాజుల మండ్యం వద్ద షుగర్ ఫ్యాక్టరీ వద్ద రైతులలో ముఖముఖి నిర్వహించారు. షుగర్ ఫ్యాక్టరీని వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడంపై కోర్టు స్టే ఇవ్వడం సంతోషం అన్నారు. ఊరందూరులో జగన్ నిర్మిస్తున్న పేదల ఇళ్ల నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి 100 కోట్లు మేర అవినీతికి పాల్పడ్డారన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని తొందరగా ఇంటికి పంపి నియోజకవర్గాన్ని కాపాడుకోవాలన్నారు. రేణిగుంటలో వైసీపీ నాయకులు వందల కోట్లు విలువ గల ప్రభుత్వ భూమిని ఆక్రమించారన్నారు. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, లేకుంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అధికారులు ఇంటికి పోక తప్పదన్నారు. తెలుగుదేశం మహిళా సంక్షేమ ప్రభుత్వం అని, రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తారని, రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశంతోనే సాధ్యం అన్నారు.. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, పార్టీ నాయకులు నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, బత్యాల చెంగల్‌రాయుడు, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు , సూళ్లూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం, పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా , అనుబంధ కమిటీలు, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పట్టణ పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.







చైతన్యరథం

ఈ రహదారి నరకానికి దారి..

# ప్రయాణం చేస్తే పాడెమీద పడుకోవడమే

- గుంటూరులో వినూత్న రీతిలో నిరసన చేపట్టిన తెలుగుయువత నేతలు




**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరులోని జేకేసి కళాశాల రోడ్డులో ప్రయాణమంటే ప్రజలు హడిలిపోయే పరిస్థితి. ఈ రహదారిలో ఇప్ప టికే ఎంతో మంది ప్రాణాలు పొగొట్టుకున్నారు. నిత్యం అనేక ప్రమాదాలకు నిలయంగా ఈ రహదారి మారిపోయింది. దీనికి కారణం రోడ్డు మధ్యలో డైవడర్ సెంట్రల్ లైటింగ్ లేకపోవడమే ప్రధాన కారణం. ఆర్టీవో కార్యాలయం నుంచి మౌర్య ఫంక్షన్ హాల్ వరకు వెంటనే డివైడర్ ను నిర్మించాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ డిమాండ్ చేశారు. శనివారం తెలుగుయువత ఆధ్వర్యంలో "ఈ రహదారి నరకానికి దారి" ప్రయాణం చేస్తే పాడెమీద పడుకోవడమే అంటూ వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నిరసనను స్థానిక పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు మాట్లాడుతూ... నిత్యం ప్రమాదాలకు నెలవైన రహదారిపై నగరపాలక సంస్థ దృష్టి పెట్టకపోవడం దారుణమన్నారు. ప్రజల నుంచి ముక్కుపిండి పన్నులు వసూల్ చేసే అధికారులు నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మధ్యలో డివైడర్, సెంట్రల్ లైంటింగ్ ఏర్పాటు చేయాలని, లేదంటే బాధితులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రావిపాటి సాయికృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ నాయకులు, తెలుగు రైతు రాష్ట్ర ప్రచార కార్యదర్శి గింజుపల్లి వెంకటేశ్వరావు, కర్నాటి సైదారావు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధులు బాజి వెంకట్రావు, షేక్ షకూర్, ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, కార్యదర్శి ఈదర త్రినాద్, 41వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు బుర్రి సురేష్, 47డివిజన్ టీడీపీ అధ్యక్షులు దాది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి టీడీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం



**కావలి (చైతన్యరథం):** కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర సమక్షంలో కావలి పట్టణ టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవెల్‌లో ఓటర్ల ప్రక్రియపై పని చేయనటు వంటి కన్వీనర్‌లను తొలగించి నూతన బూత్ లెవెల్ కన్వీనర్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 21 నుండి జరగబోయే ఎలక్టోరల్ రివిజన్ గురించి సన్నాహక అంశాలపై కాసేపు చర్చించారు.

అదేవిధంగా అర్బిఎస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గొట్టిపాటి మనోరమ, హౌస్ మ్యాపింగ్ కోఆర్డినేటర్ చిట్టాబత్తిన కార్తీక్‌లు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో నిర్వహించారు.

## బూత్ కన్వీనర్లు సుశిక్షితులైన సైనికుల్లా పని చేయాలి : బండారు



**కొత్తపేట (చైతన్యరథం):** ఎన్నికల ప్రక్రియలో భాగంగా బూత్ కన్వీనర్లు సుశిక్షితులైన సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు కోరారు. తెలుగుదేశం పార్టీ "ఇంటిగ్రేటెడ్ శిక్షణ" కార్యక్రమంలో భాగంగా రావులపాలెం కాపుకళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాబి, రామారావు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... ఓటర్ ముసాయిదా జాబితాపై దృష్టి పెట్టాలని కోరారు.

మండల పరిధిలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు పోలింగ్‌కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పార్టీ ఇచ్చిన ఆదేశాలపై కలిసికట్టుగా పనిచేయాలని నియోజవర్గ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు కోరారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి జక్కంపూడి వెంకటస్వామి, మాసాబత్తుల ఆనందరావు, మేడపాటి కాసురెడ్డి, కాసా విజయసాగర్, గుర్రయనాయుడు, కేతా శ్రీను జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, దాట్ల రాకేష్ వర్మ, బొబ్బ ప్రభాత్, గన్ని సాయి పృద్వి, అభి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కలిసిన వైసీపీ కార్యకర్తలు



**నందిగామ(చైతన్యరథం) :** ఇటీవల కాలంలో వైసిపి పార్టీకి రాజీనామా చేసిన మాగంటి అబ్బయ్య, సొసైటీ ప్రెసిడెంట్ గాంధీ, గ్రామ వైసీపి పార్టీ కన్వీనర్ కర్ల వెంకటేశ్వరరావు, వాలంటీర్ పూర్ణ వారి అనుచరగణంతో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరికపై చర్చించడం జరిగినది. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోగంటి బాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మాగంటి నరసింహారావు (బాబు),మాజీ సొసైటీ అధ్యక్షులు మాగంటి చిన్న పుల్లారావు, వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బిటి నాయుడు



**కర్నూలు (చైతన్యర్థం):** కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, జిల్లా కలెక్టర్ కార్యాలయంనందు జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సంధర్భంగా బి.టి.నాయుడు జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను, కరువు కారణంగా పొరుగు జిల్లాలకు వలసలకు వెళ్తున్నందున అలాంటి వారికి ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. అలాగే జిల్లాలో ఉన్నటువంటి ఇతర ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్ళడం జరిగింది.



హిందూపురం నియోజకవర్గంలో నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాలంపల్లి గ్రామంనందు మహాశక్తి ప్రోగ్రాం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామాంజి నమ్మ పాల్గొన్నారు.

# మిషన్ రాయలసీమ పోస్టర్‌ను ఆవిష్కరించిన సునీతమ్మ

**రాప్తాడు (చైతన్యరథం):** రాయలసీమను అభివృద్ధి చేస్తామని ప్రకటించిన (మిషన్ రాయలసీమ) హామీల మ్యానిఫెస్టో పోస్టర్‌ను రాప్తాడు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పరిటాల సునితమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. యువనేత నారా లోకేష్ బాబు యువగళం పాద యాత్రలో మన రాయలసీమ పర్యటనలో భాగంగా వెనుక బడిన రాయలసీమని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కార్యక్ర మంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధానకార్యదర్శి గడుపూటి. బి. నారాయణ స్వామి, తెలుగుయువత రాప్తాడు నియోజకవర్గం



అధ్యక్షులు మద్దినేని కృష్ణ, తెలుగుయువత మండల అధ్యక్షులు అనిల్ చౌదరి, రాజశేఖర్ రెడ్డి, మరియు తెలుగుయువత నాయకులు కృష్ణ గోపాల్, వేలూరు నవీన్, జెట్టి భరత్, గంగాధర్, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిషన్ రాయలసీమతో సీమ భవిష్యత్తు మారిపోవడం ఖాయం

కరపత్రాలు విడుదల చేసిన టీడీపీ ఇన్‌చార్జి గుండుమల తిప్పేస్వామి

**మడకశిర (చైతన్యరథం):** టీడీపీ అధికారంలోకి వచ్చి మిషన్ రాయ లసీమ కార్యక్రమం చేపడితే సీమ భవిష్యత్తే పూర్తిగా మారిపో తుందని, సంపద సృష్టితో పాటు అభివృద్ధి పెట్టడం ఖాయమని మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి వ్యాఖ్యా



నించారు. శనివారం మడకశిర టీడీపీ కార్యాలయంలో మిషన్ రాయలసీమ, భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి క్రిష్టప్ప, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగే గౌడ్, అమీదలగొంది నరసేగౌడ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెగార్లపల్లి రవికుమార్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, డీలర్ రవి, సోము తదితరులు పాల్గొన్నారు.

## 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** ధర్మవరప్పాడు తండా గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం లో ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండల



టీడీపీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహా రావు, గ్రామ సర్పంచ్ గుగులోతు మనీ హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఇంటింటికి తిరిగి జాతీయ టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్య క్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ గుగులోతూ మణి హుసేన్ నాయక్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నునావత్ నారాయణ, ఇస్లావత్ జ్వాలా, భుక్యా శ్రీను,నిమ్మగడ్డ ప్రవీణ్,భుక్యా పరుశురాం, నునావతు భగవాన్, మరీదు వెంకటేశ్వరరావు, జెట్టి జనార్ధన్, మహంకాళి సుధాకర్, బాణావతు రఘు, బాణావతు రాంసన్,బాణావతు చంద్రరావు, దేసావతు రామ్మూర్తి, గొర్రెపాటి ప్రదీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో శ్రేణులకు ఆర్‌టీఎస్‌పై ప్రత్యేక శిక్షణ



**ఒంగోలు (చైతన్యరథం):** 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టీడీపీ శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ నేత దామచర్ల జనార్థన్ సూచించారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఒంగోలు నగర మరియు మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలతో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సమావేశంలో జనార్థన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్.టీ.ఎస్, హౌస్ మాపింగ్, టెలిగ్రామ్ బాట్ ఇన్‌స్టాలేషన్ వంటి కీలక అంశాలపై చర్చించారు. గ్రామ స్థాయి నాయకుడు వరకు ప్రతి ఒక్కరూ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఇన్ ఛార్జ్ సైతం ఆయా పరిధిలోని ఓట్ల వెరిఫికేషన్ చేయడంతో పాటు... దొంగ ఓట్లను గుర్తించడం, కొత్త ఓటర్లను చేర్పించడం త్వరితగతిన చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు సైతం సోషల్ మీడియాపై దృష్టి పెట్టాలని, వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటంతో పాటు వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, దుర్మార్గాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని జనార్థన్ సూచించారు. నగర, గ్రామాలలో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం చేయడంతో పాటు మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు వినకొండ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధికి కృషి చేద్దాం

**ధర్మవరం (చైతన్యరథం):** రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సీమను అభివృద్ధి బాట పట్టిం చేందుకు హామీ ఇస్తూ, ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలు మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ పోస్టర్ ఆవిష్కరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతా నికి ఒక ప్రణాళిక ప్రకారం ఏం చేస్తామో చెబుతూ.. యువగళం పాదయాత్రలో భాగంగా యువ నాయకుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఇచ్చిన మిషన్ రాయల సీమ హామీ కరపత్రాలను ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన సత్యసాయి జిల్లా ధర్మవరం టీడీపీ



కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సంబంధించిన సభ్యులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ చౌదరి, అధ్యక్షుడు మధుసూదన్, అధికార ప్రతినిధి అమర సుధాకర్,తెలుగు యువత నియోజకవర్గం ఉపాధ్య క్షుడు సుగాల బాలు, హిందూపురం పార్ల మెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోట వాసుదేవ, తెలుగు యువత హిందూ పురం పార్లమెంట్ ఆరగనైజింగ్ సెక్రటరీ తిరుమలేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నెల్లూరులో యువగళం పాదయాత్ర విజయవంతం



▲ సంతోషం వ్యక్తం చేసిన పార్లమెంటు అధికార ప్రతినిధులు సాబీర్ ఖాన్, కృష్ణ చైతన్య

**నెల్లూరు (చైతన్యరథం):** ఉమ్మడి నెల్లూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంబమైనప్పటి నుండి ఎంతో ఉత్సాహంగా ముందుకు సాగిందని, ఈ యాత్ర విజయవంతం అయినందుకు పార్లమెంట్ అధికార ప్రతినిధులు సాబీర్ ఖాన్ , చెముకుల కృష్ణ చైతన్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టిన నారా లోకేష్ యువ గళం పాదయాత్రను నెల్లూరు జిల్లాకు చెందిన నాయకులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతమైంది అన్నారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎంతమంది నాయకులు పాద యాత్ర చేయడం ఒక ఎత్తు అయితే ఒక యువకుడిగా భవిష్యత్ తరాల నాయకుడిగా నారా లోకేష్ యువగళం పాద యాత్ర రాష్ట్రంలో ఒక ప్రభంజనం సృష్టించింది అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు పాలన అందించినప్పటికీ అన్ని వర్గాలను మోసం చేసినటు వంటి ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది ఈ యొక్క వైసీపీ ప్రభుత్వమే అని అన్నారు. కాబట్టి యువగళం పాదయాత్రలో అన్ని వర్గాలు పరిశ్రామికవేత్తలు యువత అందరూ యువ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రకు బ్రహ్మ రథం పట్టారు అని అన్నారు. నారా లోకేష్ యువ గళం పాద యాత్ర లో అనేక మార్పులు జరిగినాయి మొన్న జరిగినటువంటి ఉత్తర రాయలసీమ పశ్చిమ రాయలసీమ కోస్తాంధ్రలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఒక నిదర్శనమని అన్నారు. అలాగే యువ గళం పాదయాత్ర ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వచ్చినప్పటి నుండి టీడీపీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అలాగే జిల్లా ప్రజలందరూ ఘన స్వాగతం పలికారని అన్నారు. నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మరో రెండు వేల కిలోమీటర్లు కూడా పూర్తి చేసి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని దీనికి నెల్లూరు జిల్లా నుంచి, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఆశీర్వదించాలని అన్నారు.

చేముకల కృష్ణ చైతన్య మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం,యువత భవిత కోసం, దళిత, గిరిజన, బహుజన వర్గాల అభివృద్ధి కోసం ఒక వీరుడు, దార్శనికుడు చేస్తున్న ప్రయాణమే యువగళం. అడ్డువచ్చిన వారిని తొక్కుకుంటూ భావితరాల ఆశాదీపమై సాగుతున్న ప్రయాణమే లోకేష్ యువగళమన్నారు. "లోకేష్ యువగళం ప్రయాణం మున్ముందు కూడా వియవంతం కావాలని ఆకాంక్షిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయం అని ముఖ్యమంత్రిగా చంద్రబాబు అవ్వడం తధ్యం అని తెలిపారు. యువగళం నెల్లూరు జిల్లాలో విజయవంతం అవడం సంతోషం అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్, ఊటుకూరు దత్తాత్రేయ, అస్లం రసూల్, దేవరకొండ ప్రసాద్, ఇమ్రాన్ ఖాన్, శేషు, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో 'ఇంటిగ్రేటెడ్ శిక్షణా' కార్యక్రమం



**పోలవరం (చైతన్యరథం):** వేలేరుపాడు మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ అధ్వర్యంలో జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి శీలం వేంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రియల్ టైమ్ స్ట్రాటజీ, మన టిడిపి యాప్, ఓటర్ వెరిఫికేషన్ తదితర అంశాలపై బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జి, గ్రామ పార్టీ అధ్యక్షులకు శిక్షణ ఇవ్వటం జరిగింది. బొరగం మాట్లాడుతూ.. జగన్ రెడ్డి పాలనలో అన్నివర్గాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు అందరూ కష్టపడి పనిచేయాలని జగన్ వైఫల్యాలను గ్రామ స్థాయిలో వివరించాలి అత్యంత కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ ఎప్పటి కప్పుడు పరిశీలన చేసుకోవాలని జగన్ రెడ్డి దొంగ ఓట్లు చేర్చి గెలవాలని చూస్తున్నాడని కనుక అందరూ ఫీల్డ్ వర్క్‌తో పాటు టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి కట్టం రాంబాబు, బిసి సెల్ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ కొండపల్లి రవి, ఐటి డిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు శావిలి సుభాష్ చంద్రబోస్, ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి జారం చాందినీ విద్యా సాగరిక, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



పెనుకొండ నగర పంచాయతీ 2వ వార్డు తిమ్మాపురం ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని సిపిఎం,టిడిపి అధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.

## రాప్తాడు నియోజకవర్గంలో మహాశక్తి చైతన్య యాత్రకు శ్రీకారం

- ఈనెల 19న కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి ప్రారంభం
- 41 గ్రామాల్లో 50 రోజుల పాటు సాగనున్న యాత్ర
- మహాశక్తి వాహనాలకు స్టిక్కర్లు అతికించి ప్రదర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ మహిళా శక్తి ఏంటో రానున్న రోజుల్లో చూస్తారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మహాశక్తి చైతన్య యాత్రకు శంఖారావం పూరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో 1750 మంది మహిళా నేతలు కలసి....7వేల ప్రాంతాల్లో యాత్ర సాగే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. 50 రోజులపాటు సాగే ఈ యాత్రలో 50 లక్షల మంది మహిళలను కలిసి తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టోను వివరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ యాత్రకు సంబంధించి మాజీ మంత్రి పరిటాల సునీత శనివారం నియోజకవర్గంలోని మహిళానేతలతో అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలో ఈ యాత్ర ఎక్కడ సాగాలన్న దానిపై చర్చించారు. మొత్తం 41 పంచాయితీలలో ఈ యాత్ర సాగేలా ప్రణాళిక చేశారు. అనంతరం రూట్ మ్యాప్ విడుదల చేశారు. అలాగే మహాశక్తి వాహనాలకు స్టిక్కర్లు అతికించి వాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ... రానున్న రోజుల్లో వైసిపి తెలుగుదేశం పార్టీ మహిళా శక్తి ఏంటో చూస్తుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న మహిళలను కలిసి వారి వద్దకు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను తీసుకెళ్తామన్నారు. అందులో ప్రత్యేకించి.. ఎక్కువగా మహిళలకు అధిక ప్రాధాన్యం ఉన్న విషయాన్ని వివరిస్తామని తెలిపారు. ఈనెల 19వ తేదీన కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామం నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్ ను కూడా విడుదల చేశారు.

# ఎవరు ఏ పార్టీనో చర్చకు సిద్ధమా..?



కనిగిరి (చైతన్యరథం): ఎవరిని ఎవరు ఏ పార్టీలో చేర్చుకున్నారో చర్చకు,సిద్ధమా అంటూ వైసీపీ మండల నాయకులకు టీడీపీ నాయకులు సవాలు విసిరారు. శుక్రవారం పెదవరిమడుగు గ్రామంలోని జంపని రమణారెడ్డితో పాటు వైసీపీకి చెందిన 20 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర స మక్షంలో టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఈ చేరికలపై వైసీపీ మండల నాయ కులు కనిగిరిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి టీడీపీలో ఉన్నవారికే కండువాలు వేసి పార్టీలో చేరినట్లు ఆ నాయకులు ప్రచారం చేసుకుంటున్నా రని విమర్శించారు. దీనిపై స్పందించిన టీడీపీ మండల నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో సవాలు విసిరారు. వైసీపీలో నుంచి టీడీపీలోకి చేరిన రమణారెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ ఎన్నికల్లో వై సీపీ అభ్యర్థిగా పోటీచేసిన కొండారెడ్డి, ఇతర వైసీపీ నాయకులు నా దగ్గరకు వచ్చి పార్టీలో చేరమని అడిగిన మాట వాస్తవం కాదా అని అ న్నారు. అనంత రం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ దగ్గరకు తీసుకెళ్లి నాతోపాటు మా గ్రామానికి చెందిన మరికొందరికి వైసీపీలోకి చేర్చుకోలేదా అని ప్రశ్నించారు. అనంతరం మేమేసిన ఓట్లతోనే కదా మీ పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులు గెలిచింది నిజంకాదా అన్నారు. వైసీపీ వల్ల గ్రామంలో అభివృద్ధి జరగలేదని పార్టీని వీడి టీడీపీలో చేరితే వాస్తవాన్ని పక్కనపెట్టి వి మర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కనిగిరిలో మీడియాతో మాట్లాడిన వారిలో సగం మంది ఒకప్పుడు టీడీపీలో ఉన్నవారేనన్నారు. మమ్మ ల్ని వి మర్శించిన గుర్రం మాల్యాద్రి టీడీపీ మండల అధ్యక్షుడిగా పనిచేసిన విష యాన్ని మర్చిపోవద్ద వేమూరి రామయ్య అన్నారు. ఎవరు ఏ పార్టీ నుంచి ఏపార్టీలోకి వెళ్లారో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ సవాల్ విసిరారు. సమావేశంలో వీరయ్య, శ్రీను, రమణారెడ్డి, పిచ్చిరెడ్డి, సుబ్బరాయు డు, సత్తిరెడ్డి, శర్మ, నాగేంద్రబాబు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# మహిళాభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

▲ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు

**రాజోలు (చైతన్యరథం):** మహిళా అభ్యున్నతి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. తాటిపాకలో జరిగిన రాజోలు నియోజకవర్గ మహాశక్తి మహిళా సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత మహిళలకు సరైన గుర్తింపు వచ్చిందని స్వర్గీయ అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, అనంతరం చంద్రబాబు పాలన లో డ్వాక్రా సంఘాలను ప్రారంభించి మహిళలను ఆర్థికంగా మహాశక్తి మార్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది అన్నారు. అదేవిధంగా మహిళలకు స్థానిక సంస్థలలో యాభై శాతం రిజర్వే షన్లు ఇచ్చి ముందుకు నడిపించిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఇటీవల జరిగిన మహానాడు లో మహిళాశక్తి పేరుతో అద్భుతమైన పథకాన్ని ప్రకటించారని ఈ పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయిలు, తల్లికి వందనం పేరుతో చదువుతున్న ప్రతీ బిడ్డకు తల్లి ఖాతాలో సంవత్సరానికి 18 వేల రూపాయలు, జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఉచితంగా ఆర్ టి సి ప్రయాణాన్ని కల్పిస్తామని, ప్రతీ ఇంటికి ఉచితంగా మంచి నీటి కుళాయి లు ఇస్తానని హామీ ఇచ్చారని ఈ పథకాలన్నీ గ్రామ గ్రామాన ప్రతీ ఇంటికి ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు, మహిళలతో బాటు యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు పెన్షన్ తో బాటు, 20 లక్షల ఉద్యోగాలు, రైతులకు అన్న దాత పేరుతో సంవత్సరానికి 20 వేల రూపాయలు, బలహీన వర్గాలకు రక్షణ చట్టం, ప్రతీ పేద వాడిని ధన వంతులుగా మార్చడమే చంద్రబాబు నాయుడు గారి లక్ష్యం అన్నారు.

ఈ సందర్భంగా మొదటి విడత మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, కాంగ్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, మట్టపర్తి లక్ష్మి, పరసా సుజాత, సర్పంచ్ లు కోట పుష్పకుమారి, చెల్లుబోయిన హెలీనా, కడలి దుర్గాదేవి, వైస్ ఎంపీపీ కందికట్ల నిర్మల కుమారి, కడలి నాగలక్ష్మి, కడలి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# పరిపాలన చేతకాని జగన్‌రెడ్డి

- చిన్నపాటి కారణాలు చూపించి సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదు
- 6వ డివిజన్లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** పేదలకు సంక్షేమ పథకాలు అందని ద్రాక్షలా మారిందని, ఏవో చిన్నపాటి కారణాలు చూపి, అర్హులైన వారికి కూడా పథకాలను అందజేయడంలేదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. జగన్మోహన్రెడ్డికి పరిపాలన చేతకాకపోవడం వల్లనే రాష్ట్రం ఈ దుస్థితిలో ఉందన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ నిమ్మతోట సెంటర్లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి జగన్మోహన్రెడ్డి విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలిచి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత 'భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రచారం చేశారు. అనంతరం మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముసునూరి సురేష్ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. జగన్మోహన్రెడ్డి అమలు చేసే సంక్షేమ పథకాల నిధుల కోసం ప్రజలపై భారాలు వేస్తున్నాడని చెప్పారు. జగన్మోహన్రెడ్డికి పాలన చేతకాక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు లేక ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నాడన్నారు. ఇవన్నీ ప్రజా వ్యతిరేఖతకు నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్రెడ్డికి ఇంటికి పంపడం ఖాయమన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఆదాయాన్ని సృష్టించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను



సమర్థవంతంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పడాల గంగాధర్, నాగుమోతు రాజా, పొనుగుమాటి మోహనరావు, వడ్డేపల్లి కేశవ్, నూతక్కి బ్రహ్మం, షేక్.షకీలా, కందుబోతు దుర్గారావు, మొకర సోమినాయుడు, సీరా ప్రసాద్, పడాల వాసు, భారతీ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాయలసీమ అభివృద్ధికి చేయబోయే హామీల కరపత్రాలు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ శ్రీ పుత్తా నరసింహ రెడ్డి ఆవిష్కరించారు.

### బస్టాండ్ కన్నా దారుణంగా ఉన్న విమానాశ్రయాన్ని..

# అంతర్జాతీయస్థాయికి తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదే

**- పార్లమెంటు సభ్యులు, ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటి కో-చైర్మన్ కేశినేని నాని**




**విజయవాడ(చైతన్యరథం) :** బస్టాండ్ కన్నా దారుణంగా ఉన్న విమానాశ్రయాన్ని వెయ్యికోట్లు నిధులు తెచ్చి అంతర్జాతీయస్థాయి విమానాశ్రయంలా తీర్చిదిద్దిన ఘనతచంద్రబాబుకే దక్కుతుందని కేశినేని నాని అన్నారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పార్లమెంటు సభ్యులు, ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటి కో-చైర్మన్ కేశినేని శ్రీనివాస్ (నాని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూ.. 2014 ముందు బస్టాండ్ కన్నా దారుణంగా ఉన్న విమానాశ్ర యాన్ని అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, విమాన యాన శాఖా మంత్రి అశోకగజపతి రాజు సహకారంతో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయంగా అభివృద్ధి చేశామన్నారు. 700 ఎకరాల భూ సేకరణ చేసి, రూ.1000 కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అత్యున్నత విమానాశ్రయంలా తీర్చిదిద్దేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనులు ప్రస్తుతం నత్తనడకన సాగుతున్నాయని, 2022 చివరికి పూర్తి కావల్సిన భవన నిర్మాణాన్ని ఏప్రిల్ 2024 నాటికైనా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటు లోకి తేవాలన్నారు. ప్రధానంగా ఐదు జిల్లాల వారికి ఉపయోగపడే విజయవాడ ఎయిర్పోర్ట్ లో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విజయవాడ-ఢిల్లీ, విజయవాడ-ముంబయి, విజయవాడ-వైజాగ్, విజయవాడ-తిరుపతి మధ్య అదనంగా సర్వీసులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభు త్వం శ్రద్ధ తీసుకుని భూములు ఇచ్చిన రైతులకు చెల్లించవలిసిన నష్టపరిహారం కూడా అధికారులు త్వరగా చెల్లించాలని ఆయన కోరారు. నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో జ్యాప్యాన్ని పౌర విమానయాన శాఖా మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంపీ కేశినేని నానితో పాటు కమిటీ చైర్మన్ ఎంపీ వల్లభనేని బాలశౌరి,వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు,ఎస్పీ జాషువా,ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత రెడ్డి,కేశినేని నాని సిఫరసు మేరకు నూతనంగా ఎన్నుకోబడ్డ అడ్వైజరి కమిటీ సభ్యుడు షేక్‌మొహిద్దీన్, అధికారులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను అడ్డుపెట్టుకొని ఓట్లు తొలగిస్తారా?

- రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి (చైతన్యరథం) :** రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వాలంటీర్లు ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలిగింపు కార్యక్రమం చేపట్టడం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని జగన్ స్వారా నికి వాడుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలకు సేవకులుగా ఉండాల్సిన వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. వాలంటీర్ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పోయిందని, గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని అక్రమ మార్కుల చేతుల్లో పెట్టడం ఎంత వరకు సమంజస మన్నారు. ప్రభుత్వం వద్ద సమగ్ర సమాచారం ఉండగా... వాలంటీర్ల ద్వారా మళ్లీ సమాచార సేకరణ దేనికని నిలదీశారు. వాలంటీర్ల ద్వారా వ్యక్తిగత సమాచార సేకరణ చట్ట విరుద్ధమన్న ఆయన... వైసీపీ కార్యకర్తలకు వాలంటీర్లగా ఉద్యో గాలు కల్పించామని విజయసాయిరెడ్డే బహిరం గంగా ఒప్పకున్నారని గుర్తు చేశారు. వాలంటీర్ వ్యవస్థ రాజ్యాంగేతర శక్తిగా మారకూడదన్నదే టీడీపీ విధానమని, వాలంటీర్లైనా, మరెవరైనా రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సిందేనన్నారు. ఈ విషయంలో కేంద్రం కల్పించుకుని చర్యలు చేపట్టాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

### అధికారుల నిర్లక్ష్యం కారణంగా

# నీటమునిగిన 10 వేల ఎకరాలు

- రైతుల్ని పరామర్శించిన కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం (చైతన్యరథం):** నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి లంకపల్లి డ్రైన్, 216 హైవే వంతెన పనులు నిర్లక్ష్యం కారణంగా సీతారాంపురం, ఎస్. న్ .గొల్లపాలెం, మల్లెవోలు కృష్ణారావు పేట , గుండు పాలెం, పరిసర ప్రాంతాల్లో సుమారు 10వేల ఎకరాలు నీటమునిగింది. నాట్లు కోసం సిద్ధం చేసుకున్న నారుమల్లు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల సమస్యలు తెలుసుకున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం రైతులను పరామర్శించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు నష్టపోయారని, వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హైవే వంతెన పనులకు ఉపయోగించిన రాళ్లను వెంటనే తొలగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, రైతు సంఘం అధ్యక్షుడు గొపు సత్యనారాయణ, జిల్లా హాస్పిటల్ మాజీ చైర్మన్ తలారి సోమశేఖర్, మదిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మండల రెవెన్యూ అధికారికి

# అర్జీ సమర్పించిన టీడీపీ నేతలు



**విజయవాడ ఉత్తర (చైతన్యరథం):** 2019 జూన్ నుండి 2023 మార్చి వరకు ఈ నాలుగేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం ప్రజలకు ఎంతమందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని, అసైన్డ్ ల్యాండ్ వెనకకు తీసుకున్నా వారి పేర్లు, విస్తీర్ణం వివరాలు ఇవ్వాలని కోరుతూ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నాయకులు ఉత్తర మండల రెవెన్యూ అధికారి మాధురికి సమాచార హక్కు చట్టం ద్వారా అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమములో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబ శివరావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ గంటా కృష్ణమోహన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అజిత్ సింగ్ నగర్‌లో విజయవాడ ఉత్తర మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశానుసారం అన్ని ఎమ్మార్వో కార్యాల కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ద్వారా ఈ మండలంలో ఇళ్ల పట్టాలు ఎన్ని పంపిణీ చేశారు. ఎన్ని అసైన్డ్ ల్యాండ్స్ వెనుకకు తీసుకున్నారు వివరాలు కోరుతున్నామని ఈ కార్యక్రమం రాష్ట్రములోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్నదని తెలిపారు. సమాచార హక్కు చట్టం నియమాలు ప్రకారం 30 రోజుల్లో లోపల ఆ వివరాలు ఇవ్వవలసి ఉంటుందని ఆ వివరాలు వచ్చినాక తమ తదుపరి కార్యాచరణ తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా కృష్ణమోహన్, అలా తారక రామారావు, పిరియా సోమేశ్వరరావు, బంగారు నాయుడు, మురళీకృష్ణంరాజుసుల్తానా, దుర్గారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపిరెడ్డి దోపిడిరెడ్డిగా మారారు

**- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు మండిపాటు**

**నరసరావుపేట (చైతన్యరథం):** నరసరావుపేటలో గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దోపిడిరెడ్డిగా మారారని, గత నాలుగేళ్లలో అవినీతి అక్రమాలు, భూ దోపిడీలు భారీగా పెరిగాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో తప్పుడు బిల్లులు పెట్టి 76 లక్షల అవినీతి చేశారని, ఆడిటింగ్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ తనిఖీలలో ఈ విషయం బయటపడిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన 76 లక్షల అవినీతిలో హాస్పిటల్ చైర్మన్, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డైరెక్షన్లోనే జరిగిందన్నారు. ప్రభుత్వ అసుపత్రికి వచ్చే నిధులన్ని దోచుకోవాలనే ఆసుపత్రిలో ఉన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుట్రలో భాగమేనన్నారు. గోపిరెడ్డి అక్రమ సంపాదన రోజు రోజుకు పెరుగుతూ.... వ్యక్తిగత ఆస్తులు పెంచుకుంటున్నారని చదలవాడ దుయ్యబట్టారు. నరసరావుపేటలో 12 కోట్ల విలువ చేసే 42 సెంట్లు భూమి, హైదరాబాద్ హైవే మేడ్చల్లో సర్వే నంబర్ 401/డి1,401/డి లో భూమి గోపిరెడ్డి సుస్మిత పేరు మీద రిజిస్ట్రేషన్ ఉందని, భీమిలిలో నాలుగు కోట్ల విలువ చేసే కాంప్లెక్స్‌లు గోపిరెడ్డి కుటుంబ సభ్యుల పేరుపై ఉన్నాయన్నారు. వైన్, మైన్, ల్యాండ్, శాండ్,అక్రమ రేషన్ బియ్యం, గంజాయి, మత్తు పదార్థాలు, ఐపీఎల్ బెట్టింగ్ మాఫియాతో వేల కోట్లు దోచుకున్నారని, ప్రజాధనాన్ని దోచుకుంటున్న ఆయన పేరు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాదని దోపిడి రెడ్డి శ్రీనివాసరెడ్డియని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆర్థిక మూలాలు లేవని బహిరంగంగానే పోటీ చేయలేని ప్రకటించిన గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి నాలుగు సంవత్సరాల కాలంలోనే ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని చదలవాడ ప్రశ్నించారు. నరసరావుపేటలో జరుగుతున్న అవినీతి అక్రమాలు,భూ కబ్జాల పై పల్నాడు జిల్లా కలెక్టర్,ఎస్పీలు విచారణ చేయించి దోషులను శిక్షించాలన్నారు.




# అభివృద్ధి, సంక్షేమాలు టీడీపీ శ్వాస ధ్యాస

▼ కాకినాడ మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణ మూర్తి

**కాకినాడ (చైతన్యరథం):** అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం మళ్లీ కావాలంటే తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కాకినాడ 48 వార్డులో (ఎస్.అచ్యుతాపురం) వస్తున్నా 'మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి' కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందించమన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక ధరలన్నీ ఆకాశాన్ని అంటాయన్నారు. అభివృద్ధి ఎక్కడా జరగలేదని ప్రజల వాపోతున్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కరువైన శాంతి భద్రతలతో అల్లాడిపోతున్న ఆడ బిడ్డలకు రక్షణ కవచలంగా నిలిచేందుకు యువనేత లోకేష్ రాష్ట్రమంతా తిరగనున్నారని, రాష్ట్రాన్ని కాపాడాలంటే టీడీపీ రావాలన్నా అవసరాన్ని ప్రజలకు వివరించటానికి ఈ పాదయాత్ర మొదలు పెట్టారన్నారు. లోకేష్ పాదయాత్రకు వెల్లువెత్తుతున్న ప్రజానీకాన్ని చూసి వైసిపి నాయకులు గుండెల్లో వణుకు ప్రారంభమైందని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, సరిదే నాగ హరినాథ్, 48వ డివిజన్ కోనాల కృష్ణ, నూకల ఉదయ భాస్కర్, వెలుపుకొండ రాంబాబు, లావేటి శ్రీను, కొరాఠి తిరుమల రావు, గుండ్రోజు శ్రీనివాస్, గొతుసూర్యనారాయణ, చింతపల్లి సత్తిబాబు, కాళ్ళ శ్రీను,మిరపల ప్రకాష్ పడమటి వీరబాబు , చాట్రాతి సాయిబాబా, బొజ్జ భవాని సాంబశివరావు, పిల్లి విజయ్ గోపాల్, చల్మాజీ, బాబురావు, వాసు, దంగేటి వెంకటరమణ, కింతాడ శేఖర్,లోవరాజు, పెమ్మాడి శ్రీను గంటా రమణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి పోలీస్ స్టేషన్
# ఎదుట పులివర్తి సుధారెడ్డి ధర్నా



**చంద్రగిరి (చైతన్యరథం):** చంద్రగిరిలో వైసీపీ ఎమ్మెల్యే ఫ్యాక్షన్ రాజకీయాలు మొదలుపెట్టారని, ఇసుక అక్రమ రావాణాను అడ్డుకోవాల్సిన పోలీసులే అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఊడిగం చేస్తూ ప్రశ్నించిన టీడీపీ కార్యకర్తలపై దాడులు చేయడం దారుణమని పులివర్తి సుధారెడ్డి మండి పడ్డారు. ఈ మేరకు శనివారం చంద్రగిరి పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహిం చిన నిరసనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చెప్పాడని పోలీసులు ఇసుక అక్రమ రవాణా దారులకు రక్షణ కల్పిస్తున్నారని, ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ అధికారులు ఎవరు ఎలాం టి అనుమతులు ఇవ్వకపోయినా అక్రమ రవాణాకు పాల్పడు తున్నారని అన్నారు. అధికార పార్టీ నేతల అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిని అక్రమ కేసులతో వేధించడం జైలులో పెట్టి కొట్టడం దారుణ మన్నారు. తప్పు చేస్తే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలిగానీ కొట్టేంత తప్పు ఏం చేశారని నిలదీశారు. అక్రమ అరెస్టుకు గురైన వారిని వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

▼ శ్రేణులకు బడేటి చంటి పిలుపు




**ఏలూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, 2024లో పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బడేటి చంటి పిలుపునిచ్చారు. శనివారం ఏలూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్ టీ ఎస్, వాట్సాప్ గ్రూప్ క్రియేషన్, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, డివిజన్ ఇన్ ఛార్జ్ లు, బూత్ ఇన్ ఛార్జ్ లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# రూ.2 వేల కోట్ల తాత్కాలిక సాయం అందించండి

**- కేంద్రానికి హిమాచల్‌ప్రదేశ్ సీఎం వినతి -**



**సిమ్లా:** వరదలతో భారీగా నష్టపోయిన హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి తాత్కాలిక సాయంగా తక్షణం 2 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు శనివారం కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలోని వరద బాధితులకు పరిహారం పెంచడానికి సహాయ నిబంధనలను మారుస్తామని చెప్పారు.

గత వారంలో భారీ నుండి అతి భారీ వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, రోడ్లు మూసుకుపోవడం, సహా మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలో రూ. 4,000 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు. నష్టం అంచనాలు కొనసాగుతున్నందున ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.1 లక్ష పరిహారం ఇస్తామని ప్రకటించిన సుఖు, పరిహారాన్ని పెంచేందుకు సహాయ నిబంధనల్లో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలను ఆదుకోవడానికి విపత్తు సహాయ నిధిని ఏర్పాటు చేశామని, తన ప్రభుత్వంలోని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బాధితుల సహాయార్థం ఒక నెల జీతాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారని సుఖు చెప్పారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ అసోసియేషన్లు , హిమాచల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ అధికారులు, ఇతరులు కూడా ఈ నిధికి ఒక రోజు వేతనాన్ని అందించాలని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. మేము బిజెపి శాసనసభ్యుల కూడా విరాళం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. సాధారణ ప్రజలకు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వరదల్లో చిక్కుకున్న 75,000 మంది పర్యాటకుల్లో 67,000 మందిని రక్షించామని, అందులో 250 మంది లాహౌల్ మరియు స్పితిలలో మంచుతో చిక్కుకున్న చంద్రతాల్‌లో చిక్కుకున్నారన్నారు. మౌలిక సదుపాయాల పునరుద్ధరణపై దృష్టి సారించామని ముఖ్యమంత్రి చెప్పారు. కొంతమంది పర్యాటకులు ఇప్పటికీ కసోల్ మరియు తీర్థన్ లోయలో ఉన్నారు. వారంతా క్షేమంగా ఉన్నారని, వారికి ఆహారం, ఇతర నిత్యావసర వస్తువులు అందించామని తెలిపారు. గడిచిన 15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,100 కోట్లు విడుదల చేసిందని, ఇందులో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌కు రూ. 610 కోట్లు, జలశక్తి శాఖకు రూ. 218 కోట్లు, రాష్ట్ర విపత్తు సహాయ నిధికి రూ. 180 కోట్లు ఉన్నాయని తెలిపారు.

# క్లిష్టమైన సవాలుగా సైబర్ సెక్యూరిటీ

**- జీ-20 సదస్సులో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ -**



**న్యూఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా నేడు సైబర్ సెక్యూరిటీ ఒక క్లిష్టమైన సవాలుగా మారిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ సంక్లిష్టతను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేక రెట్లు పెంచబోతోందన్నారు. ఒక దేశంలో సైబర్ దాడి జరిగితే, ఇతర దేశాలు సహకరించి ఉమ్మడి పరిష్కారాలను రూపొందించాలని మంత్రి అన్నారు. సైబర్ సెక్యూరిటీ సవాళ్లను తగ్గించేందుకు కొత్త సాధనాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సైబర్ భద్రతను అధిగమించేందుకు బహుముఖ విధానం అవసరమన్నారు. ఢిల్లీ శివార్లలోని గురుగ్రామ్‌లో శనివారం ఈ ఏఐ యుగంలో సైబర్ నేరాలు, భద్రతపై జరిగిన జీ- 20 సదస్సులో వైష్ణవ్ మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ సవాళ్లు, బిగ్ టెక్ గుత్తాధిపత్యం, డిజిటల్ విభజనను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యల గురించి వివరించారు. మంత్రి తన ప్రసంగంలో సైబర్ సెక్యూరిటీ ఒక క్లిష్టమైన సవాలుగా ఉందని, ఏఐ ఈ సంక్లిష్టతను అనేక రెట్లు పెంచబోతోందని పేర్కొన్నారు. మనకు జాతీయ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ కోసం ఒక వ్యూహం ఉండాలన్నారు. సంస్థాగత స్థాయిలో ఒకట, వ్యక్తిగత స్థాయిలో మరొక వ్యూహం ఉండాలన్నారు.

# ఈ ఎద్దు ధర కోటి రూపాయలు

**- యమునా వరదల్లో కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది**



**న్యూఢిల్లీ:** పొంగిపొర్లుతున్న యమునా వరద జలాల్లో చిక్కుకుపోయిన జంతువులు, పశువులను జాతీయ విపత్తు సహాయ బృందాలు కాపాడుతున్నాయి. వాటిలో అత్యంత అరుదైన రకానికి చెందిన ప్రీతమ్ జాతికి చెందిన ఎద్దును కాపాడి బయటకు తెచ్చారు. విశేషమేమిటంటే దీని ధర 1 కోటి రూపాయలు వరకూ ఉంటుంది.

ఘజియాబాద్‌లోని ఎన్డీఆర్ఎఫ్ 8వ బెటాలియన్ సిబ్బంది నీటిలో చిక్కుకున్న పశువులు, మేకలు ఇతర జంతువులను బయటకు తీసుకువస్తున్నారు. దాదాపు 6,000 జంతువులను గత మూడు రోజుల్లో సురక్షితంగా తరలించినట్లు నివేదిక అధికారులు తెలిపారు. 45 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టి ఈ ఏడాది యమునాలో నీటి

# అస్సాంలో వరదల బీభత్సం



**గువాహటి:** దేశ తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో వరదలు ముంచెత్తుతున్నాయి. అస్సాంలోని 17 జిల్లాలు వరదలతో అతలాకుతలమవుతున్నాయి. అసోంలోని 17 జిల్లాల్లో వరదల కారణంగా 67,000 మంది ప్రజలు ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర సహా ప్రధాన నదులు పలు చోట్ల ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. భూటాన్‌లోని కురిచు డ్యామ్ నుండి అదనపు నీటిని విడుదల చేస్తున్నందున అస్సాం దిగువ ప్రాంతాలలో వరదలు వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. జిల్లా యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రవాహాన్ని నియంత్రించడానికి అదనపు నీటిని జాగ్రత్తగా గేట్ల ద్వారా మళ్లిస్తున్నాము" అని ఆయన ట్వీట్ చేశారు. సిక్కింలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి రాష్ట్ర ఉత్తర ప్రాంతాలలోని పలు రహదారులు తెగిపోయాయి. జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు వెంబడి 9వ మైలు ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్ నుండి భారతదేశం, చైనాలను కలిపే నాథు లా పాస్, త్సోమ్‌గో లేక్, బాబా మందిర్ వంటి పర్యాటక ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయని అధికారులు తెలిపారు. ఉత్తర సిక్కింలో గత ఏడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దూర్ జిల్లాలో గురువారం కల్జని నదిలో ఇద్దరు వ్యక్తులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఒకరి మృతదేహం లభించగా, మరొకరి ఆచూకీ కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

బెంగాల్‌లో జూలై 12 మరియు 13 తేదీల్లో భారీ వర్షపాతం నమోదైంది, దీని కారణంగా అలీపుర్‌దువార్ జిల్లాలోని తోర్సా మరియు కల్జని నదులు ప్రమాద స్థాయిని దాటాయి. జల్‌పైగురిలో, హాషిమారా సమీపంలోని మెచ్‌పరా గ్రామంలో వరదల కారణంగా చిక్కుకుపోయిన 24 మంది చిన్నారులతో సహా 72 మందిని సైన్యం రక్షించింది.

# మువ్వన్నెల రంగులతో బుర్జ్ ఖలీఫా వెలుగులు



**దుబాయ్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటన సందర్భంగా దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా భవనం భారత జాతీయ జెండా రంగులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. రెండు రోజుల ఫ్రాన్స్ పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ శనివారం యూఏఈలోని అబుదాబి చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్‌లోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా భారత త్రివర్ణ పతాకంతో వెలిగిపోయింది. గౌరవనీయమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి స్వాగతం అని రాసి ఉన్న బ్యానర్లతో పాటు భవనంపై ప్రధాని మోదీ చిత్రం కూడా ప్రదర్శించారు. ఇలా ఉంటే యుఏఈ చేరుకున్న ప్రధాని మోదీకి అబుదాబిలో విమానాశ్రయంలో యువరాజు హిజ్‌హైనెస్ షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ స్వాగతం పలికారు. అనంతరం మోదీ ట్విట్టర్‌లో యుఏఈ అధ్యక్షుడితో కలిసి కూర్చున్న చిత్రాన్ని పంచుకున్నారు. ఇరు దేశాల సొంత కరెన్సీలలో వాణిజ్యంపై కుదరనున్న ఒప్పందం మా బలమైన ఆర్థిక సహకారం, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. భారతదేశం, యుఏఈ వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, ఆహార భద్రత, శాస్త్ర, సాంకేతికత, విద్య, ఫిన్‌టెక్, రక్షణ, భద్రత వంటి అనేక రంగాలలో సహకరించుకుంటున్నాయన్నారు.

## ఇటలీలో సిబ్బంది సమ్మెతో వందలాది విమానాలు రద్దు



**రోమ్:** వైమానిక సిబ్బంది సమ్మె కారణంగా ఇటలీ అంతటా శనివారం వందలాది విమానాలు రద్దయ్యాయి. దేశంలో ఇది పర్యాటక సీజన్ కావడంతో ప్రయాణీకులు ప్రత్యామ్నాయ ప్రణాళికలు వేసుకోవాల్సి వచ్చింది. మెరుగైన పని ఒప్పందాలు, వేతనం కోసం యూనియన్లు డిమాండ్ చేయడం వల్ల ఇటలీలో వేసవికాలం తరచుగా రవాణా సమ్మెలు జరుగుతుంటాయి. దీంతో పర్యాటకులు చిక్కుకుపోతుంటారు. రెండు సంవత్సరాల కరోనా మహమ్మారి నష్టాల తరువాత పర్యాటకం బాగుంది అనుకుంటున్న సమయంలో ఈ సమ్మెలు ఇబ్బంది పెడుతున్నాయి. రైల్వే సిబ్బంది కూడా సమ్మె చేస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఐటీఏ సంస్థ 133 విమానాలను రద్దు చేసినట్లు తెలిపింది, వాటిలో చాలా వరకు దేశీయమైనవే. కొన్ని మాత్రం మాడ్రిడ్, ఆమ్‌స్టర్‌డామ్, బార్సిలోనా వంటి యూరోపియన్ గమ్యస్థానాలకు వెళ్లేవి. తక్కువ-ధర విమానయాన సంస్థలు ర్యానైర్, వ్యూలింగ్ ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సమ్మె కారణంగా విమానాలను రద్దు చేశాయి. కార్మికులు పైలట్లు, ఫ్లైట్ అటెండెంట్లు, బ్యాగేజ్ హ్యాండ్లర్లు, విమానాశ్రయ సిబ్బంది తదితరులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె కారణంగా ప్రయాణికులకు ఎదురైన అసౌకర్యానికి విమానయాన సంస్థలు క్షమాపణలు తెలిపాయి. ఇలా ఉంటే రైల్వే సిబ్బంది సమ్మె కారణంగా గత రెండు రోజుల్లో హై-స్పీడ్ రైళ్లతో సహా అన్ని రైళ్లు నిలిచిపోయాయి.

## హెూర్ముజ్ జలసంధి ప్రాంతంలో అమెరికా యుద్ధ విమానాలు

**వాషింగ్టన్:** ఇరాన్ దాడుల నుంచి నౌకలను రక్షించేందుకు వ్యూహాత్మకమైన హెూర్ముజ్ జలసంధి చుట్టూ వ్యూహాత్మకంగా యుద్ధ విమానాలను అమెరికా మోహరిస్తోందని సీనియర్ రక్షణ అధికారి ఒకరు శుక్రవారం తెలిపారు. ఇరాన్, రష్యా, సిరియాల మధ్య పెరుగుతున్న సంబంధాలపై అమెరికా ఆందోళన చెందుతోందన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో గస్తీ విధుల్లో ఉన్న ఏ-10 దాడి విమానాలను పెంచడానికి ఎఫ్-16 యుద్ధ విమానాలను ఈ వారాంతంలో గల్ఫ్ ప్రాంతానికి పంపుతున్నట్లు తెలిపారు. గత వారం జలసంధికి సమీపంలో ఇరాన్ రెండు చమురు ట్యాంకర్లను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించింది, వాటిలో ఒకదానిపై కాల్పులు జరిపిన తర్వాత అమెరికా ఈ చర్యలు తీసుకుంటోంది. జలమార్గం గుండా కదులుతున్న నౌకలకు ఈ విమానాలు రక్షణ కల్పిస్తాయని ఆ అధికారి చెప్పారు. అమెరికా క్షిపణి విధ్వంసక నౌక ఒకటి సంఘటనా స్థలానికి చేరుకున్నప్పుడు ఇరాన్ నౌకాదళానికి చెందిన నౌకలు రెండు సందర్భాల్లోనూ వెనక్కి తగ్గాయి.

## పార్సిల్‌లో మనిషి వేలు

ఫ్రాన్స్ అధ్యక్ష భవనంలో కలకలం



**పారిస్:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అధికారిక నివాసం ఎలిసీ ప్యాలెస్‌లో మనిషి వేలుతో కూడిన పార్సిల్ కలకలం రేపింది. ఈ వారం మొదట్లో వచ్చిన ఈ పార్సిల్‌పై పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం శుక్రవారం ధృవీకరించింది. అధ్యక్షుడిని బెదిరించే ఉద్దేశంతో ఈ పార్సిల్ పంపించారనే నేరారోపణతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఆ వేలు పార్సిల్ పంపించిన వ్యక్తిదే అయి ఉంటుందని ప్రాసిక్యూషన్ అధికారి అనుమానిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. అతడి మానసిక పరిస్థితి సరిగా ఉండకపోవచ్చని కూడా సదరు అధికారి భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, గత జూన్‌లో పోలీసు అధికారులు 17 ఏళ్ల నహెల్ మెర్జోక్‌ను కాల్చి చంపడంపై ఫ్రాన్స్‌లో వారం రోజులపాటు తీవ్రమైన హింసాత్మక నిరసనలు చెలరేగిన కొన్ని రోజుల తర్వాత ఈ పార్సిల్ రావడంతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.

## శాన్ ఫ్రాన్సిస్కోలో భారతీయ అమెరికన్ల శాంతి ర్యాలీ



**శాన్‌ఫ్రాన్సిస్కో:** అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరంలోని భారత కాన్సులేట్ ముందు అనేక మంది భారతీయ అమెరికన్లు తమ మాతృదేశానికి మద్దతుగా శాంతి ర్యాలీ నిర్వహించారు. శాన్ ఫ్రాన్సిస్కోలో ఇటీవల ఖలిస్తాన్ మద్దతుదారులు భారత దౌత్య కేంద్రంపై దాడి చేసి దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు. ప్రయత్నించిన తరువాత భారతదేశానికి సంఘీభావం తెలిపేందుకు అనేక మంది భారతీయ అమెరికన్లు ఇక్కడి భారత కాన్సులేట్ ముందు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఖలిస్తాన్ మద్దతుదారులు జూలై 2న శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ కార్యాలయంపై దాడి చేశారు. ఇది నెలరోజుల వ్యవధిలో ఖలిస్తాన్ మద్దతుదారులు పాల్పడిన రెండో హింసాత్మక చర్య. అంతకుముందు మార్చి 19న, ఖలిస్తాన్ అనుకూల నిరసనకారుల బృందం శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై దాడి చేసి ధ్వంసం చేసింది. ఖలిస్తాన్ అనుకూల నినాదాలు చేస్తూ, నగర పోలీసులు ఏర్పాటు చేసిన తాత్కాలిక భద్రతా అడ్డంకులను బద్దలు కొట్టి, కాన్సులేట్ ప్రాంగణంలో ఖలిస్తాన్ పేరుతో రెండు జెండాలను ఏర్పాటు చేశారు. వెంటనే ఇద్దరు కాన్సులేట్ సిబ్బంది ఆ జెండాలను తొలగించారు.

కాగా ఖలిస్తాన్ వారుల హింసాత్మక చర్యలకు నిరసనగా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఇండియన్ కాన్సులేట్ ముందు శుక్రవారం శాంతియుత ర్యాలీ నిర్వహించి శాన్ ఫ్రాన్సిస్కో చుట్టుపక్కల ఉన్న అనేక మంది భారతీయ అమెరికన్లు భారతదేశానికి మద్దతుగా నిలిచారు. హింసకు కారణమైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. అమెరికాలోని భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధు గురువారం శాన్ ఫ్రాన్సిస్కోలోని కాన్సులేట్‌ను సందర్శించి భారత దౌత్యవేత్తలు, అధికారులతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలకు మంచిది కాదు కాబట్టి ఉగ్రవాద ఖలిస్తానీ భావజాలానికి చోటు ఇవ్వవద్దని కెనడా, బ్రిటన్, అమెరికాలను భారతదేశం కోరింది.

చైతన్యరథం

# ఇదే జగన్ మార్క్, మోసపూరిత అభివృద్ధి..



జగనన్నా.. కాలనీలో అవస్థలు చూడన్నా!




## నాలుగు జూలై 15లు అయ్యాయి..

## రోడ్లు మాత్రం మారలేదు.